## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا جَآءَكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاٰيٰتِنَا فَقُلْ سَلٰمٌ عَلَيْكُمْ كَتَبَ رَبُّكُمْ عَلٰى نَفْسِهِ الرَّحْمَةَ ۙ اَنَّهٗ مَنْ عَمِلَ مِنْكُمْ سُوْٓءًۢا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِنْۢ بَعْدِهٖ وَاَصْلَحَ ۙ فَاَنَّهٗ غَفُوْرٌ رَّحِيْمٌ

**అనువాదం:** మా సూక్తులను విశ్వసించు వారు నీ వద్దకు వచ్చినప్పుడు నీవు (వారితో) ఇట్లనుచుండుము. “ మీకు శాంతి కల్గుగాకా!. ( మీ కొరకు ) మీ ప్రభువు అనుగ్రహమును తమ కర్తవ్యముగా చేసుకొనెను. (అనగా) మీలో నుండి ఎవడేని మూఢత్వంతో దుష్కార్య మొనర్చిన తరువాత పశ్చత్తాప పడి సరి దిద్దుకొనినచో అతడు (అనగా అల్లాహ్) నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడనియు, పరుమ కారుణ్యమూర్తియనియు గుర్తుంచు కొనుము. **(అల్ అన్ఆమ్: 55).**


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ   نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ   وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7** సంచిక : **26**

వార్షిక చందా 575/-రూ॥

**30 జూన్ 2022 క్రీ, శ. 29 జుల్ ఖాయిదహ్ 1443 హి,ఖ. 30 ఏహ్‌సాన్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

---

భూకంపాలు సంభవించక ముందే భూమి పై తల క్రిందులు చేయు భూకంపాలు సంభవించునని నా తరుపున ఎన్నో సార్లు వార్తలు ప్రచురించబడినాయి.

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-

ఒకసారి నా సోదరుడు మిర్జా గులాం ఖాదిర్ కొద్ది కాలమే అనగా పదిహేను రోజులు జీవించునని నాకు స్వప్నములో చూపబడింది. ఆ తరువాత అతడు తీవ్ర అనారోగ్యానికి గురైనాడు.అతడు శరీరం లో ఎముకలు కనిపించే విధముగా బలహీనపడిపోయాడు.మంచం పై కూర్చున్నా కూడ కనిపించరాని స్థితి. మలమూత్రాలు మీదనే చేసుకునేవారు. స్పృహ లేని స్థితిలో యుండేవారు. నా తండ్రి మీర్జా గులాం ముర్తజా గారు గొప్ప వైద్యులు వారు కూడ ఆశ వదిలించుకొని ఇక ఇతడు కొద్ది రోజులే బ్రతుకునని చేప్పారు. ఆ కాలంలో నాది యుక్త వయస్సు ప్రార్థన చేయు శక్తి నాలో యుండెను. అల్లాహ్ ప్రతి విషయము పట్ల సర్వశక్తులు గలవాడని విశ్వసించే స్వభావము నాది. వాస్తవానికి అతని శక్తులను ఎవరూ అంచన వేయలేరు. అతని వాగ్దానానికి విరుద్ధమైన, అతని గొప్పతనానికి వ్యతిరేకమైన మరియు అతని ఏకత్వానికి విరుద్ధమైన విషయములు తప్ప అన్నీ అతనికి సాధ్యమైన అంశములే. అందుచే నేను ఈ తీవ్ర అనారోగ్యపరిస్థితిలో కూడ అతని గూర్చి దువా చేయనారంభించాను.ఈ దువా ద్వారా నేను మూడు విషయములలో నా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భావించాను. మొదలు నా దువాను అల్లాహ్ స్వీకరిస్తాడా?దానికి నేను అర్హున్నేనా? రెండవది, హెచ్చరిక రూపంలో చూపబడిన స్వప్నము, దివ్యవాణీలలో ఆలస్యము జరుగునా?లేదా ? మూడవది,తీవ్ర అనారోగ్యానికి గురై అస్తిపంజరంగా మిగిలిన వ్యక్తి స్వస్థత పొందగలడా? లేదా? ఈ విధముగా ఆలోచిస్తూ నేను దువా చేయనారంభించాను.నా పై సర్వ అధికారాలు గల అల్లాహ్ ప్రమాణము, దువా చేయుటతోనే అతనిలో మార్పు కనిపించింది. ఆ రోజుల్లోనే అతడు హాలులో నడుస్తున్నట్లుగా నేను స్వప్నములో చూశాను. కాని అప్పుడు ఇతరుల సహాయం లేకుండ ప్రక్కకు తిరుగలేని పరిస్థితి. దువా చేస్తూ పదిహేను రోజులు గడిచింది. ఆ తరువాత అతనిలో ఆరోగ్య బహిర్గత లక్షణాలు కనిపించాయి. కొద్ది దూరం నడవాలని అతడు కోరిక వ్యక్తపరిచాడు. ఇతరుల సహాయంతో నిలబడి కర్ర సహాయంతో నడవసాగెను. తరువాత కర్రను కూడ వదిలిలేసి కొద్ది రోజుల్లోనే పూర్తి ఆరోగ్యాన్ని పొంది పదిహేను సంవత్సరాలు జీవించి మరణించారు. అల్లాహ్ తాలా అతని జీవిత పదిహేను రోజులను పదిహేను సం॥ రాలుగా మార్చినాడని ఈ సంఘటన ద్వార మనకు తెలియుచున్నది.ఇతడే మా దేవుడు, తన భవిష్యవాణులను తాను మార్చి పూర్తి చేయగల శక్తి గలవాడు. కాని మా వ్యతిరేకులు అల్లాహ్ కు ఆ శక్తి లేదని అంటారు.

ఒకసారి స్వప్నావస్థలో నేను అల్లాహ్ ను దర్శించాను. నేను కొన్ని సంఘటనలు ఇలా జరుగుతే బాగుండునని నా చేతితో కొన్ని భవిష్యవాణులు వ్రాసి సంతకం కొరకు ఆ కాగితాన్ని అల్లాహ్ ముందు ప్రవేశపెట్టాను. అల్లాహ్ తాలా ఆలస్యము చేయకుండా ఎర్రని సిరా పెన్నుతో సంతకం చేసినాడు. సంతకం చేసేముందు పెన్నులో సిరా ఎక్కువైనప్పుడు చిలుకరించుట్లుగా పెన్నును చిలుకరించి సంతకం చేసినాడు.అల్లాహ్ తాలా నేను కోరినట్లుగా ఆ విషయాల పై ఆమోదముద్ర వేసి నన్ను కరుణించిన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను.ఆ తరువాత నేను మేల్కొన్నాను.ఆ సమయంలో అబ్దుల్లాహ్ సన్నూరి గారు మసీదు గదిలో నా పాదాలు మసాజ్ చేస్తూ నా వెంటే వున్నారు.అతని కళ్ల ముందే పరోక్షంగా నా చొక్కా మరియు అతని టోపి పై ఎర్రని చుక్కలు పడ్డాయి. వింత ఏమనగా ఎర్రని చుక్కలు పడుట మరియు పెన్నును చిలుకరించుట క్షణం తేడా లేకుండా ఏకకాలంలో జరిగాయి. ఆధ్యాత్మికేతర వ్యక్తి ఈ రహస్యాన్ని నమ్మలేడు, అనుమానించును, దీనిని ఒక స్వప్నము కింద జతకట్టును. కాని ఆధ్యాత్మికత పరిజ్ఞానముగల వ్యక్తి దీనిని అనుమానించడు. ఇదే విధముగా దేవుడు నిర్జీవులను సజీవులుగా జేస్తాడు. ఈ వృత్తాంతాన్ని మొత్తం అబ్దుల్లాహ్ సన్నూరి గారికి వినిపించాను. ఆ సమయంలో నా కళ్లలో నుండి కన్నీరు ప్రవహిస్తుండెను. అబ్దుల్లాహ్ సన్నూరి గారు ఈ స్వప్నానికి ప్రత్యక్ష సాక్షి. దీనితో అతడు చాలా ప్రభావితం చెంది శుభంగా భావిస్తూ నా చొక్కా ను తీసుకున్నాడు. నేటికి అది అతని వద్ద గలదు.

భూకంపాలు సంభవించక ముందే భూమి పై తల క్రిందులు చేయు భూకంపాలు సంభవించునని నా తరుపున ఎన్నో సార్లు వార్తలు ప్రచురించబడినాయి. నా భవిష్యవాణి ప్రకారముగా సాన్‌ఫ్రాన్సిస్కో మరియు ఫార్మూసా వగైరా ప్రదేశాలలో సంభవించిన భూకంపాలు అందరికి తెలిసినవే. కాని ప్రస్తుతం 16 అగస్టు 1906న అమేరికా దక్షిణ భూభాగం చిల్లీ రాష్ట్రం లో గొప్ప భూకంపం సంభవించింది. ఇది గతంలో సంభవించిన భూకంపాల కంటే తక్కువేమి కాదు. ఇది పదిహేను చిన్న పెద్ద నగరాలను, పట్టణాలను నాశనం చేసింది. వేలకొద్ది మంది మరణించారు. పది లక్షల మంది నేటికి నిరాశ్రయులుగా మిగిలి యున్నారు. ఇది నిదర్శనమెట్లగును, ఈ భూకంపాలు పంజాబ్ లో ఎందుకు రాలేదని బహుశ మూర్ఖులు ప్రశ్నిస్తారు.కాని దేవుడు పంజాబ్ కే కాదు సర్వ ప్రపంచానికి దేవుడని వారికి తెలియదు. మొత్తం ప్రపంచం కొరకు ఈ వార్తలు పంపినాడు, కేవలం పంజాబ్ కొరకే కాదు. దేవుని భవిష్యవాణీలను అన్యాయంగా తోసిపుచ్చుడం, దేవుని సత్యాన్ని కప్పి పుచ్చాలనుకోవడం వారి దురదృష్టం. అయినా ఇలాంటి తిరస్కరణతో సత్యం దాగదు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఇబ్నే మస్‌వూద్ రజియల్లాహ్ అన్హు ఉల్లేఖిస్తూ ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెల్పుచుండగా నేను విన్నాను. ఇద్దరు వ్యక్తులను కాకుండా మరెవరిని చూసి అసూయ పడకూడదు. ఒకరికి అల్లాహ్ తాలా ధనమును ఇచ్చినప్పుడు దానిని అతడు సమయ స్ఫూర్తితో ఖర్చుచేయు చున్నతో అట్టి వ్యక్తి మొదటివాడు, ఒకరిని అల్లాహ్ తాలా సరైన విజ్ఞానంను అచ్చినప్పుడు అందదుకు అనుగుణముగా న్యాయముగా అతడు నడున్తూ ఇతరులకు ఆ విజ్ఞానంను నేర్పించు వ్యక్తి రెండవవాడు.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హ్ ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి తన పవిత్ర సంపాదనలో నుండి ఒక ఖర్జూర ఫలముకు సమానంగా దానధర్మాలు చేసినచో అల్లాహ్ తాలా అట్టి దాన ధర్మాలను స్వీకరించును. ఆ తరువాత దాన ధర్మాలు చేయువారి కోసం అతని సంపాదనలో అదే విధముగా వృద్ధిని కల్పిస్తాడు. ఏ విధముగానైతే మీలో తప్పిపోయిన వారు తిరిగి మిమ్ములను చేరుకున్నట్లుగా. అలా వారి దాన ధర్మాల ఫలము పర్వతాలకు సమానమై పోతాయి.

(సహి బుఖారి, సంపుటి 3, కితాబుస్సౌమ్, ప్రచురణ 2008, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**మీరు తప్పకుండా అల్లాహ్ మరియు అతని రసూలు సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతారని, తప్పకుండా నమాజ్‌లను సల్పుతారని, తప్పకుండా జకాత్‌ను చెల్లిస్తారని మీ నుండి అల్లాహ్ యొక్క వాగ్దానాలు, లెక్కలను తీసుకోవడం జరుగుతుంది. ఇవే అంశాలపై మీరు మీ భార్య పిల్లల వైపు నుండి కూడ బైఅత్ చేయుదురు.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖలీఫాయే రాషీద్ సిద్ధీఖే అక్బర్ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ప్రావీణ్యతలు మరియు ఘనవిజయాల ప్రస్తావన.**

**నీవు చేపట్టునట్టి ప్రతి పనిలో దైవభీతిని కల్గియుండుము. ఇన్నల్లాహ్ మఅ అల్లజీనా అత్తఖౌ వల్లజీనా హుం మోహసినూన్**

**ఖిలాఫతే ఉలా లో ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా చేపట్టునట్టి యుద్ధాలలో కొన్నింటిని గూర్చిన ప్రస్తావన.**

**గౌ॥ సాబిరా భేగం సాహెబా భర్త రఫీఖ్ అహ్మద్ భట్ సాహెబ్ ఆఫ్ సియాల్కోట్ మరియు గౌ॥ సరియా రషీద్ సాహెబా భర్త రషీద్ అహ్మద్ బాజ్వా ఆఫ్ కెనడాల ప్రస్తావనలు మరియు పరోక్ష జనాజ నమాజ్ ల ప్రకటన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 06 మే 2022, (06 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ను గూర్చి గత జుమా ప్రసంగాలలో వారి కాలంలో జరిగిన యుద్ధాల ప్రస్తావన కొనసాగినది. వాటికి చెందిన కొన్ని వివరాలను నేను మీ ముందు ప్రస్తావించుతాను. తద్వారా ఆనాటి కాలంలో ఉన్నటువంటి తీవ్ర పరిణామాలను గూర్చి కూడ తెలుస్తుంది. నేను ముందుగా తెల్పినట్లుగా 11 యుద్ధాలు జరిగాయి. వాటిలో మొదటి యుద్ధం ను గూర్చిన వివరణ ఇలా గలదు. ఈ సైన్యం తులైహా బిన్ ఖువైలద్, మాలిక్ బిన్ నువైరహ్, సజాఅ బిన్తే హారిస్ మరియు ముసైల్మా కజ్జాబ్ వంటి తిరుగుబాటుదారులు, ధర్మభ్రష్టులు, అసత్య ప్రవక్తుత్వ వాగ్దానం చేసిన వారిని అణిచివేయడం కోసం పంపించబడింది. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలాఆ అన్‌హు ఒక పతాకమును హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు అప్పగించారు. ఆపై వారిని తులైహా బిన్ ఖువైలైద్ పోరాడమని ఆదేశించారు. అక్కడి యుద్ధం ముగియగానే బుతాఅ బిన్ మాలిక్ నువైరహ్‌తో పోరాడమని ఆదేశించారు. ఒకవేళ అతడు పోరాడుటకు వచ్చినప్పుడే యుద్ధం చేయండి లేనిచో లేదని తెలిపారు. అనగా అతడే స్వయముగా ముందు యుద్ధంను ప్రారంభించనచో యుద్ధం చేయండి. బుతాఅ బనూ అసద్ ప్రాంతానికి చెందిన ఒక చెలిమ పేరు. అక్కడ ఈ యుద్ధం జరిగింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)( ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 527)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రంత్ సాబిత్ బిన్ ఖైస్ రజిను అన్సార్‌లకు అమీర్‌గా నియమిస్తూ మరల వారిని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఆధ్వర్యంలో యుద్ధం చేయమని ఆదేశించారు. ఆపై హజ్రత్ ఖాలిద్ రజికు తులైహా మరియు ఉబైయినా బిన్ హిస్న తో యుద్ధం చేయమని సూచించారు. ఈ తెగలవారు బనూ ఉసైద్‌కు చెందిన బుజాఖా అనే ఒక చెలిమా వద్ద నివాసముండేవారు. (తారీఖ్ తిబ్రి, సంపుటి 2, పుట 260, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడానికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కొరకు ఒక పతాకంను ఏర్పాటు చేసి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఖాలిద్ బిన్ వలీద్ రజి దేవుని యొక్క చాలా ప్రియమైన దాసుడు. పైగా దేవుని ఖడ్గాలలో ఒక ఖడ్గము వంటివారు. వారికి అల్లాహ్ తాలా అవిశ్వాసులు మరియు దాంబికులను అణిచివేయు బాధ్యతలను అప్పగించాడు. (అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 3, పుట 313, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2001)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను తులైహా మరియు ఉయైయినా ల వైపు పంపించారు. ఆ ఇరువురి శత్రువు తెగలను గూర్చి సంక్షిప్తమగా తెలియజేయుదును.

తులైహా అసదీ అసత్య ప్రవక్తుత్వపు వాగ్దానాలు చేసిన వారిలో ఒకడు. ఇతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి రోజులలోనే ప్రవక్తగా ప్రకటించుకున్నారు. అతని పూర్తి పేరు తులైహా బిన్ ఖువైలద్ బిన్ నౌఫిల్ బిన్ నజ్‌లా అస్‌ది. ఆముల్ వుఫూద్ అనగా బృందాల సంవత్సరం అనగా హిజ్రి 9వ సంవత్సరంలో తన జాతి వారైన బనూ అసద్ వారితో కలిసి ఇతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చాడు. మదీనా చేరుకొని వారందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలిపారు. చేసిన ఉపకారంను గుర్తు చేస్తూ ఇలా అన్నారు. మేము మీ సన్నిధికి వచ్చాము. అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేదని, మీరు అల్లాహ్ ప్రవక్త మరియు సందేశహరులని సాక్ష్యమిస్తున్నాము. మరల వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు. నిజానికి మీరు మా వైపు ఎవరిని కూడ పంపించలేదు. మేము మా తరువాత తరాల వారికి సరిపోతాము. ఆ తరువాత వారు మదీనా నుండి వెళ్ళిపోయారు. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలోనే తులైహా ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నాడు. పైగా ప్రవక్తుత్వ ప్రకటన కూడ చేశాడు. సమీర నగరాన్ని తన సైనిక స్థావర కేంద్రముగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆద్ జాతికి చెందిన ఒక వ్యక్తి పేరు సమీరా. అతని పేరు మీదే ఆ పేరు పెట్టడం జరిగింది. ఈ ప్రాంతం మదీనా నుండి మక్కాకు ఒక రోజు ప్రయాణ దూరంలో ఉన్నది. ఈ ప్రాంతానికి నలువైపుల నల్లరంగు గుట్టలు కొండలు ఉన్నాయి. దాని వలన కూడ ఆ పేరు పెట్టారని చెప్పుకుంటారు. మొత్తానికి అతడు ప్రకటన చేశాడు. ప్రజలు అతని శిష్యరికంను అంగీకరించారు. అతడు ప్రజలను మోసం ఎలా చేశాడనగా అతడు ఆయా ప్రజలతో కలిసి ఒక ప్రయాణం చేశాడు. నీళ్ళు అయిపోయాయి. ప్రజలు తీవ్ర దాహంతో ఇబ్బంది పడసాగారు. అందుకు అతడు ప్రజలతో ఇలా అన్నాడు. మీరు నా హిలాల్ అనే గుర్రంపై కొన్ని మైళ్ళ దూరం వెళ్ళండి అక్కడ మీకు మంచి నీళ్ళు కనిపిస్తాయి అని అన్నాడు. అందుకు వారు కూడ అలాగే చేశారు. అలా వారికి మంచి నీళ్ళు కనిపించాయి. అలా ఆ గ్రామీణ ప్రజలు ఆ ఉపద్రవానికి బాసటగా నిలుచుటకు కారకులైనారు. గతంలోనే అతడు మంచి నీటి ప్రాంతాన్ని చూసి ఉండవచ్చును. అందుకే చాలా చాకచక్యముతో వారిని అక్కడికి పంపించాడు. అందుచేత ఆ అజ్ఞానులు మోసపోయి అతని ఉపద్రవానికి కారకులైనారు. మొత్తానికి అతని మోసపూరిత వ్యవహారంలో మరొక వ్యవహారం ఏమిటనగా, అతడు నమాజ్‌లోని సజ్దాలను రద్దుచేశాడు. అనగా నమాజ్‌లలో సజ్దాల అవసరమే లేదని ప్రకటించాడు. తద్వారా ప్రజలను అతడు

తనపై ఆకాశం నుండి దైవవాణి అవతరిస్తుందని నమ్మించాడు. కల్పిత మరియు కూర్పు చేసిన వ్యాఖ్యాలను అతడు దైవవాణిగా పేర్కొన సాగాడు.

చరిత్ర ద్వారా తెలియు విషయమేమనగా, మూర్ఖత్వపు కాలంలో ఈ జోతిష్యులు చెప్పేవారు కల్పిత మరియు జోడించిన వ్యాఖ్యాములను ప్రజలకు చెప్పి వారిపై తమ ప్రతాపాన్ని చూపించుకునేవారు. తులైహా కూడ ఈ జోతిష్య కోవకు చెందినవాడే. తులైహా అసది మనస్సు అతన్ని మోసం చేసింది. అతని దందా పెరుగుతూ పోసాగింది. అతని బలం పెరిగిపోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అతని గూర్చి తెలిసినప్పుడు హుజూర్ (స) జిరార్ బిన్ అజ్వర్ అస్దిని అతనిని హత్యచేయమని పంపించారు. కాని ఆ పని జిరార్ రజి శక్తిని మించిన పని అయిపోయింది. ఎందుకనగా సమయంతో పాటు అతని బలం కూడ పెరిపోయింది. ప్రత్యేకించి అసద్ మరియు ఘత్ఫాన్ తెగలకు చెందిన మిత్ర పక్షకులు కూడ అతనిని విశ్వసించసాగారు. ఫలితముగా అతని బలం ఇంకా పెరిగిపోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. కాని తులైహ వ్యవహారంలో తీసుకోబడిన చర్య పూర్తి కాలేదు. ఖిలాఫత్ బాధ్యతలను హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు చేపట్టిన తరుణంలో తిరుగుబాటు దారులను, ధర్మభ్రష్టులను అణిచివేయడానికి సైన్యాన్ని సిద్ధం చేసి సేనాధిపతులను నియమించువేళ ఈ తులైహా అసది వైపు హజ్రత్ అబూబకర్ రజి ఖాలిద్ బిన్ వలీద్ ఆధ్వర్యంలో సైన్యాన్ని పంపించారు. (సయ్యదినా అబూబకర్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి, రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 316–318, మక్తబతు ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్) (ఉసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 94, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 290)

వీరు కేవలం ధర్మభ్రష్టలే కాదు. కేవలం అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేసినవారే కాదు. వీరు ముసల్మానులతో యుద్ధం చేయడానికి సిద్ధమైనవారు. వారికి నష్టాన్ని కల్గించుటకు అన్ని రకాలుగా ప్రయత్నించిన వారు.

ఉయయ్యినా బిన్ హిస్న ఎవరు?. అతని గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. ఈ ఉయయ్యినా అహ్జాబ్ యుద్ధ సందర్భములో బనూ ఫజారాకు నాయకత్వం వహించిన వ్యక్తి. ఈ యుద్ధ సమయంలో అవిశ్వాసులకు చెందిన మూడు సైన్యాలు బనూ ఖురైజాతో కలిసి మదీనాపై తీవ్రమైన దాడి చేయాలని సంకల్పించుకున్నారు. ఆ మూడు సైన్యాలలో ఒక సైన్యానికి ఈ ఉయయ్యినాయే నాయకత్వం వహించాడు. అహ్జాబ్ యుద్ధంలో అవిశ్వాసులు ఓడిపోయిన తరువాత అతడు ఈ దాడి చేయాలని సంకల్పించుకున్నాడు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరం బయటికి వచ్చి దాడులు చేయువారిని అడ్డుకొని వారిని చిత్తు చిత్తుగా ఓడించారు. ఈ యుద్ధాన్నే జి ఖరద్ యుద్ధం అని పిలుస్తారు.

(సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ అనువాదం, పుట 139, ప్రచురణ షిర్కత్ ప్రిటింగ్ ప్రెస్ లాహోర్)

ఉయయ్యినా బిన్ హిస్న మక్కా విజయం కంటే ముందే ఇస్లాంను స్వీకరించాడు. పైగా మక్కాకు బయలుదేరినా సైన్యంలో పాల్గొన్నాడు. అలా మక్కా విజయాని కంటే ముందే ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత అతడు హునైన్ మరియు తాయిఫ్ యుద్ధాలలో కూడ పాల్గొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 9వ సంవత్సరంలో బనూ తైమీమ్ వారితో యుద్ధం చేయడానికి ఇతని నాయకత్వంలోనే 50 మంది సైనికులను పంపించారు. వారిలో అన్సార్లు మరియు ముహాజిర్ అనుచరులు కూడ ఉన్నారు. నేటి యుద్దానికి గల కారణ మేమనగా, బనూ తైమీమ్ తెగవారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జకాత్ సేకరులను అడ్డుకునేవారు. పైగా వీరు సిద్దీఖ్ కాలంలో తిరుగుబాటు చేస్తూ ధర్మభ్రష్టులతో కలిసి విపత్తుకు ఆజ్యం పోశారు. అలా తులైహా వైపు ఆకర్షించ బడ్డారు. అతని బైఅత్ చేశారు. ఆ తరువాత కాలంలో మరల ఇతడు ఇస్లాంను స్వీకరించాడు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 4, పుట 639, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005) (జియాన్నబి పీర్ ముహమ్మద్ అక్రం షా అల్ అజ్హరీ, సంపుటి 4, పుట 566–567, ప్రచురణ తఖ్లీఖే మర్కజ్ ప్రింటర్స్ లాహోర్ హి 1420)

ఈ ప్రజలు గతంలో కూడ ఇస్లాంకు వ్యతిరేకముగా పోరాటం చేశారు. ముసల్మానులు అయినారు. అయినా కూడ మరల పోరాటానికి పాల్పడ్డారు. మరల ఇలా లిఖించబడింది. అబస్ మరియు జుబ్యాన్ మరియు వారి మిత్రపక్షాల వారు బుజాఖా ప్రాంతంలో ఏకమయ్యారు. తులైయ్యా బనూ జదీలా మరియు తే తెగకు చెందిన రెండవ శాఖ వారైన గౌస్ వారికి మీరు త్వరగా నా వద్దకు రండి అని సందేశాన్ని పంపగా, వారు వెంటనే అతని వద్దకు చేరుకున్నారు. ఆపై వారు వారి జాతి వారికి కూడ అతనితో కలసిపోండని నచ్చజెప్పారు. ఫలితముగా వారు కూడ తులైహాతో కలిసి పోయారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి జుల్ ఖుస్సా నుండి బయలుదేరుటకు ముందు హజ్రత్ అద్ది రజితో మీరు ముందుగా మీ జాతి ప్రజల వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పండి. లేనిచో వారు నాశనమైపోతారు. అనగా యుద్ధం చేసినచో నాశనమైపోతారు. హజ్రత్ అద్ది రజి తమ జాతి ప్రజల వద్దకు చేరుకొని వారిని జర్వా మరియు ఘూరిబ్ ప్రాంతాలలో అడ్డుకున్నారు. వారికి ఇస్లాం సందేశాన్ని అందించి వారిని ఆహ్వానించారు, వారికి భయాన్ని కల్పించారు. జర్వా కూడ ఘత్ఫాన్ ప్రాంతంలోని ఒక చిన్న ప్రాంతం పేరు. బనూ ముర్రలో బిన్ ఔఫ్ అనే చెలిమా ఉన్నట్లుగా కూడ చెప్పుకుంటారు. మొత్తానికి వారి వెనకాల హజ్రత్ ఖాలిద్ రజిను పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి వారితో ముందుగా తే తెగల చుట్టు ప్రక్కల వారితో యుద్ధాన్ని ప్రారంభించండి. ఆ తరువాత బుజాఖా వైపు కదలండి. ఆ తరువాత చివరిలో బుతాఅకు చేరుకోండి. అక్కడ కూడ శత్రువులను మట్టుబెట్టిన తరువాత తదుపరి ఆదేశాలు లభించనంత వరకు మరోచోటుకు యుద్ధానికి బయలుదేరకండి అని ఆదేశించారు.

హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా ఖైబర్ వైపునకు వెళ్ళుతున్నట్లుగా ప్రకటించారు. వారి ప్రకటన తరువాత ప్రజలకు ఈ విషయంను గూర్చి తెలిసిపోయింది. ఆ తరువాత వారు అక్కడి నుండి మరలి సల్మా కొండల వద్ద ఖాలిద్ను కలుస్తారని కూడ తెలిసిపోయింది. మరొక కథనము ద్వారా తెలియున దేమనగా, హజ్రత్ అబూబకర్ రజి ఈ విధమైన ప్రకటన ఎందుకు చేశారనగా శత్రువులకు ఈ విషయం తెలిసినచో వారి వెనకాల మరొక సైన్యం వస్తుందని శత్రువులు భయభ్రాంతులకు గురి అవుతారని భావించారు. వాస్తవానికి వారు ముందే హజ్రత్ ఖాలిద్ రజితో సైన్యం మొత్తాన్ని పంపించారు. హజ్రత్ ఖలీద్ కూడ బయలు దేరినారు. బుజాఖా నుండి వెనుదిరిగి వారు అజాఅ ప్రాంతానికి బయలుదేరినారు. అజాఅ మరియు సల్మా ఇవి రెండు కొండల పేర్లు. సల్మాను గూర్చి గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఈ కొండ సమీరా కొండకు ఎడమవైపు ఉన్నది. మరొక కథనము మేరకు అజాఅ అనే కొండ బనూ తై కొండల పర్వతానికి చెందినదని కూడ పేర్కొంటారు.

మొత్తానికి హజ్రత్ ఖాలిద్ రజి వారు ఖైబర్ వైపు వెళ్ళుచున్నట్లుగా అక్కడి నుండి తై వారితో యుద్ధం చేయడానికి వెళ్ళుతారని ప్రకటించారు. ఫలితముగా తై వారు తమ ప్రాంతంలోనే ఉండాలి, తులైహా వారికి సహకరించుటకు వెళ్ళకూడదని ఒక వ్యూహాన్ని రచించారు. హజ్రత్ అద్ది రజి కూడ తై వారి వద్దకు వచ్చారు. వారికి ఇస్లాం సందేశాన్ని అందించారు. అందుకు వారు అబుల్ ఫుసీల్ పట్ల మేము విధేయతను చూపము అని ఖచ్చితముగా చెప్పారు. అబుల్ ఫుసీల్ అనగా హజ్రత్ అబూబకర్ రజి. ఫసీల్ అనగా ఒంటే లేదా ఆవుకు చెందిన పిల్ల అని అర్థం. తల్లి నుండి విడిపోయిన దానిని గాని లేదా పాలు మాన్పించిన దానిని గాని ఫసీల్ అంటారు. ఎందుకనగా బిక్ర మరియు ఫసీల్ద్ అనే రెండు పదాలకు ఒంటె పిల్ల అని అర్థం. అందుకు కొందరు హజ్రత్ అబూబకర్ రజిను హేళనగా, అవమానిస్తూ అబుల్ ఫజీల్ అనగా ఒంటె పిల్లల తండ్రి అని పిలిచేవారు. హజ్రత్ అద్ది రజి వారితో ఇలా అన్నారు. మీవపై చాలా పెద్ద సైన్యం వేగంగా వస్తుంది. అది మీపై ఏ మాత్రం దయాదక్ష్యాణ్యాలను చూపదు. యుద్ధ వాతవరణం ఎంత భయంకరంగా కొనసాగుననగా ఏ ఒక్కరికి కూడ అభయం లభించదు. నేను మీకు నచ్చజెప్పాను. ఇకపోతే మీ ఇష్టం, మీకు నచ్చినట్లు చేసుకోండి.

మరొక కథనములో ఈ విధముగా గలదు: వారు తమ తెగవారితో ఇలా కూడ అన్నారు. అప్పుడు మీరు హజ్రత్ అబూబకర్ రజిను ఫహలుల్ అక్బర్ అనే బిరుదుతో పిలుస్తారు. ఫహల్ అనగా అన్ని జంతువులలోని మగ జంతువు అని అర్థం. అనగా ఇప్పుడు మీరు హేళన చేస్తూ, కించ పర్చుతూ వారిని ఒంటె విడిచిన చిన్న పిల్ల అని గుర్తుచేసుకుంటున్నారు. యుద్ధం తరువాత మీరు వారిని ఒక బలవంతమైన మగ జంతువుగా తప్పకుండా కీర్తిస్తారు. తై తెగవారు వారి మాటలను విని ఇలా అన్నారు. మంచిది! అలాగైతే మీరు ముందుగా ఆ సైన్యం వద్దకు చేరుకొని వారు మాపై దాడి చేయకుండా చూడండి. ఈ లోగా మేము మా తోటి తెగ అయినా బుజాఖా ప్రజలను కూడ వెనుకకు తీసుకవస్తాము. ఒకవేళ మేము తులైహాను వ్యతిరేకించినచో అతని సైన్యంలో ఉన్నటు వంటి మా తెగ ప్రజలను అతడు హతమార్చుతాడు. లేదా వారిని యుద్ధ సంపద క్రింద ఖైదీలుగా మార్చుకుంటాడు. అతడు తన శత్రువులను వదిలి పెట్టడు అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అదే విధముగా తై తెగకు చెందిన ప్రజలు కూడ మా ప్రజలు కూడ

తులైహా సైన్యంలోనే ఉన్నారు. కావున మా ప్రజలు వెనుదిరిగి వచ్చినా లేదా మేము ముసల్మానులం అవుతున్నామనే అనుమానం వచ్చిన అతడు మావారందరిని హతమార్చుతాడు అని విన్నవించుకున్నారు.

హజ్రత్ అద్ది రజి హజ్రత్ ఖాలిద్ రజిను సుఖ్ అనే ప్రాంతంలో స్వాగతించారు. సుఖ్ అనే ప్రాంతం కూడ మదీనా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఒక ప్రాంతం. హజ్రత్ అద్ది రజి ఇలా అన్నారు. ఓ ఖాలిద్! మీరు నాకు మూడు రోజుల సమయాన్ని ఇవ్వండి. 500ల మంది యుద్ధ వీరులు మీకు తోడుగా వస్తారు. వారితో కలిసి మీరు శత్రువులతో యుద్ధం చేయవచ్చును. వారిని మీరు నరకపు అగ్నిలో పడవేయడాని కంటే ఈ పనియే గొప్పది. అనగా తై తెగకు చెందిన యువకులు మీకు తోడుగా వస్తారు. వారు శత్రువులతో యుద్ధం చేస్తారు. హజ్రత్ ఖాలిద్ రజి వారి సలహాను ఆమోదించారు. హజ్రత్ అద్ది రజితమ జాతి ప్రజల వద్దకు మరల వచ్చారు. అంతకు ముందే తే తెగవారు బుజాఖా నుండి తమ జాతి ప్రజలను వెనుకకు తీసుకరావడం కోసం మనిషిని పంపించారు. తెగవారు తులైహా సైన్యంలో ఉన్నటు వంటి తమ వారికి ఈ విధముగా సందేశాన్ని పంపించారు. మీరు త్వరగా రండి! ఎందుకంటే ముసల్మానులు తులైహా సైన్యంపై దాడి చేయడానికి ముందే మనపై అనగా తే తెగవారిపై దాడిచేయడానికి సిద్ధముగా ఉన్నారు. కావున మీరు త్వరగా వచ్చి ఈ దాడులను అడ్డుకోండి. వారు ఈ విధమైన ఎత్తుగడను వేశారు. ఫలితముగా వారు సైన్య పరంగానే తమ జాతి వద్దకు తిరిగి వచ్చారు. ఒకవేళ అలా ఎత్తుగడ వేయనిచో తులైహా మరియు అతని సన్నిహితులు వారిని ప్రాణాలతో రానిచ్చేవారు కాదు. ఆ తరువాత హజ్రత్ అద్ది రజి హజ్రత్ ఖాలిద్ రజిను పిలిపించి తమ తెగవారికి మరల ఇస్లాం వైపు ఆహ్వానించమని సందేశాన్ని పంపించారు.

ఒక రచయిత ఈ విధముగా వ్రాసారు: అద్ది గారి గొప్ప ఘనకార్యమేమనగా, వారు తమ జాతి ప్రజలను ఇస్లామీయ సైన్యంలో పాల్గొనుటకు ఆహ్వానించారు.

బనూ తే సైన్యం ఖాలిద్ రజి సైన్యంలో కలవడంను శత్రువుల మొదటి ఓటమిగా పేర్కొనవచ్చును. ఎందుకనగా తే తెగవారిని అరబ్ ప్రాంతంలోనే అత్యంత శక్తివంతమైన తెగగా పేర్కొనేవారు. ఈ కారణం చేతనే ఇతర తెగలవారు కూడ వారికి ప్రాధాన్యతనిచ్చేవారు. వారి బలాన్ని, శక్తి సామర్థ్యములను గౌరవించేవారు. వారికి భయపడేవారు. ఆయా ప్రాంతాలలో వారికి చాలా గౌరవం, ఆధిపత్యత ఉండేది. ప్రక్కనున్న తెగలవారు కూడ వారి మిత్ర పక్షముగా కొనసాగెందుకు ప్రయత్నించేవారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 260, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(అబ్దుల్లాహ్ బిన్ సబా మరియు దూసురే తారీఖీ అఫ్సానే, సంపుటి 2-3, పుట 92, అనువాదం సయ్యిద ఖల్బి హేస్సేన్ రజ్వీ, ప్రచురణ హిజ్రి 1427) ( సయ్యిదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సేన్ హైకల్ అనువాదం పుట 138, ప్రచురణ షిర్కత్ ప్రెటింగ్ ప్రెస్ లాహోర్) (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహార శైలి రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబీ, అనువాదం పుట 324, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్, పాకిస్తాన్) (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ ఉర్దూ అనువాదం షేక్ అహ్మద్ పానిపత్, పుట 157) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట6, సంపుటి 1, పుట 119) (అల్ మంజద్ పుట 585, ఫసల్ పుట 570-571) ( ప్రాంగ్ సీరత్, పుట 157, జవాహిర్ అకాడమీ కరాచి)

ఆ తరువాత ఖాలిద్ రజి అక్కడి నుండి జదీలా తెగవారితో యుద్ధం చేయడం కోసం ఉన్‌సుర్ అనే ప్రాంతం వైపు బయలుదేరినారు. ఉన్‌సుర్ కూడ తే తెగకు చెందిన ఒక చెలిమ గల ప్రాంతం పేరు. అక్కడి చెలిమ చుటు ప్రక్కల నివాసాలు ఉండేవారు. హజ్రత్ అద్ది రజి వారితో ఇలా అన్నారు. తే తెగవారు ఒక పక్షిని పోలినవారు. జదీలా తెగ తే తెగ యొక్క రెండు రెక్కలలో ఒక రెక్కను పోలి ఉంటుంది. మీరు నాకు కొన్ని రోజుల సమయాన్ని ఇవ్వండి. బహుశా అల్లాహ్ తాలా జదీలా తెగవారికి కూడ సన్మార్గమును అనుగ్రహించవచ్చును. ఏ విధముగానైతే అతడు గౌస్ అనగా తే తెగకు చెందిన ఇతర వర్గాల వారిని మార్గభ్రష్టత్వం నుండి కాపాడినాడో అదే విధముగా యుద్ధం జరుగకుండానే వీరు మారిపోవచ్చును. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి అంగీకరించారు. హజ్రత్ అద్ది రజి జదీలా తెగ వారి వద్దకు చేరుకొని నిరంతరం చర్చల పరంపరను కొనసాగించారు. చివరికి వారు హజ్రత్ అద్ది రజి బైఅత్ చేయుటకు సిద్ధమైపోయారు. అలా వారు ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని హజ్రత్ అద్ది రజి హజ్రత్ ఖాలిద్ రజికు తెలిపారు. అంతేగాకా ఆ తెగకు చెందిన 1000 మంది సైనికులు ముస్లిం సైన్యంలో చేరిపోయారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 260, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 314)

తే తెగవారు ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తులైహా అసది సైన్యం వైపు బయలుదేరినారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి శత్రువుల సమీపంకు చేరుకోని శత్రువులను గూర్చి సమాచారాన్ని సేకరించడం కోసం హజ్రత్ ఉక్కాషా బిన్ మిహ్‌సన్ రజి మరియు హజ్రత్ సాబిత్ బిన్ అఖ్రమ్ రజిను పంపించారు.

వీరు శత్రువుల సమీపంనకు చేరుకోగానే తులైహా మరియు అతని సోదరుడు సల్మాలు కూడ ముసల్మానుల సమాచారంను తెలుసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే సల్మా హజ్రత్ సాబిత్ బిన్ అఖ్రమ్‌కు ఎలాంటి అవకాశం ఇవ్వకుండానే వారిపై దాడి చేసి వారిని అమరుడిని చేశాడు. రెండవ వైపు తన సోదరుడు తనకు ఎదురుపడిన వ్యక్తిని హతమార్చిన విషయాన్ని గమనించి తనకు ఎదురు పడిన వ్యక్తి అంతమొందించుటకు తన సోదరుడిని సహాయం కోసం పిలిచాడు. అనగా ఉక్కాషాను ఎదుర్కొవడానికి సహాయం కోసం పిలిచాడు. ఓ సోదరుడా!రమ్ము ఇతడు నన్ను చంపబోతున్నాడు అని అరిచాడు. అలా వారు ఇరువురు కలిసి హజ్రత్ ఉక్కాషాపై దాడి చేసి వారిని కూడ అమరుడిని చేశారు. ఆ తరువాత వారు ఇరువురు వెనక్కి వెళ్ళిపోయారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ ఉక్కాషా రజిను మరియు సాబిత్ అన్సారి రజిను శత్రువుల సమాచారంను తెలుసుకోని రావడానికి పంపారు. తులైహా సోదరుడు హిబాల్ వారికి ఎదరుపడినప్పుడు వారు ఇరువురు అతనిని అంతమొందించినట్లు గలదు. ఇందులో ఎంత వరకు సత్యం ఉన్నది అనే విషయాన్ని అల్లాహ్‌యే ఎరుగును. ఒకవేళ ఈ కథనము సరైనదే అయినచో వారు పోరాడినచో ఆ పోరాటంలోనే చనిపోయి ఉండవచ్చును. ఎందుకనగా వీరు కేవలం సమాచారంను తెలుసుకోవడానికి వెళ్ళారు. పోరాటం చేయడానికి కాదు. ఈ విషయం అనగా హిబాల్ మృతిని గూర్చి తులైహాకు తెలిసినప్పుడు అతడు మరియు అతని సోదరుడు సల్మా వారిని పట్టుకోవడానికి రావచ్చును. ఆక్రమంలోనే తులైహా హజ్రత్ ఉక్కాస్ రజిను అతని సోదరుడు హజ్రత్ సాబిత్ రజిను అమరులను చేసి తిరిగి వారు ఇరువురు తమ స్థావరాలకు వెళ్ళిపోవచ్చును.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 261-262, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2012) (అల్ కామిల్ ఫి త్తారీఖ్, సంపుటి 2, పుట 208-209, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)

హజ్రత్ ఖాలిద్ తన సైన్యంతో ముందుకు వెళ్ళారు. ఈ క్రమంలోనే వారు హజ్రత్ సాబిత్ రజి అమరుడై పడిపోయిన ప్రాంతానికి చేరుకున్నారు. కాని వారిలో ఎవరికి కూడ వారి అమరత్వంను గూర్చి ఎలాంటి సమాచారం లేకుండెను. కాని ఒక్కసారిగా ఒక సైనికుని కాలు వారిపై పడింది. ముసల్మానులు ఈ ఘటనను జీర్ణించుకోలేక పోయారు. ఆ తరువాత క్షుణ్ణంగా అన్వేషించగా హజ్రత్ ఉక్కాషా రజి కూడ అమరులైన విషయం తెలిసిపోయింది. ఈ విషయం తెలిసిన తరువాత ముసల్మానులు ఇంకా ఎక్కువ చలించిపోయారు. ఆ క్రమంలో ముసల్మానులు ఇలా అన్నారు. ముసల్మానుల నాయకులలో ఇద్దరు గొప్ప నాయకులు, గుర్రపు సైన్యంలో ఇద్దరు గుర్రపు వీర సైనికులు అమరులైనారు. ఈ పరిస్థితులను నిశితంగా పరిశీలించిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజి తమ సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. సైన్యాన్ని యుద్ధం కోసం సిద్ధం చేశారు. కాని మరల వారు తే తెగ వారి వద్దకు వెళ్ళారు. మరొక కథనములో అందుకు గల కారణం ఈ విధముగా గలదు. హజ్రత్ అద్ది బిన్ హాతిమ్ రజి ఇలా అన్నారు. నేను హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు మీరు నా వద్దకు వచ్చి కొన్ని రోజులు బస చేయండి. నేను తే తెగలకు చెందిన అన్ని వర్గాల వారి వద్దకు రాయబారులను పంపిస్తాను. ఫలితముగా మీ వద్ద ప్రస్తుతం ఉన్న సైన్యానికి రెట్టింపు సైన్యం మీ వద్ద ఏకమవుతుంది. ఆ తరువాత నేను కూడ స్వయముగా మీ శత్రువులతో పోరాడుటకు మీతో పాటు బయలు దేరుతాను. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి వారి వద్దకు వెళ్ళారు.

మరొక కథనములో హజ్రత్ ఖాలిద్ రజి ఖస్మా సల్మాలో ఉడక్ ప్రాంతంలో బస చేశారని గలదు. కాని మరొక కథనములో మాత్రం వారు రజి అజాఅ ప్రాంతంలో బస చేసినట్లు గలదు. ప్రజలు యుద్ధంను ప్రారంభించగానే ఉయయ్యిన బనూ ఫజారకు చెందిన 700ల మంది సైనికులతో కలిసి తులైహా నాయకత్వంలో భీకరమైన యుద్ధం చేశాడు.

ఉయయ్యినా మరియు తులైహా ఇద్దరు కలిసిపోయారు. వారు ఇరువురు కలిసి ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధం చేశారు. తులైహా ఉన్నితో చేయబడిన తన గుడారం ముందు భాగంలో దుప్పటిని కప్పుకొని కూర్చొని ఉన్నాడు. ఇతడు

ప్రవక్తగా ప్రకటించుకున్నాడు. అందుకే గుడారంలో కూర్చొని ఉన్నాడు. రహస్య సమాచారాన్ని ఇచ్చేవాడు. మీరు యుద్ధం చేయండి, నేను ఇక్కడి నుండే ఏం జరుగబోతుందో మీకు సమాచారం అందిస్తాను అని అనేవాడు. కావున అతని సైన్యం యుద్ధంలో నిమగ్నమైంది. ఉయయ్యినాకు యుద్ధంలో బాధకల్గినప్పుడు, తీవ్ర నష్టాన్ని చవిచూసినప్పుడు అతడు తులైహా వద్దకు వచ్చి ఇప్పటి వరకు జిబ్రాయీల్ నీవద్దకు రాలేదా? అని అడిగాడు. యుద్ధంలో ఖడ్గపు కోతలు పడుచున్నాయు. మరో ప్రక్క నీకు దైవవాణి అందుతుందని, సువార్త వాణులు అందుతాయని చెప్పుకొస్తున్నావు. ఇప్పటి వరకు ఫలితమును గూర్చి జిబ్రాయీల్ నీతో ఏమి చెప్పలేదా? అని అడిగాడు. ఇంతకు జిబ్రాయీల్ నీవద్దకు వచ్చాడా? అని అడిగాడు. అందుకు అతడు రాలేదని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఉయయ్యినా తిరిగి వెళ్ళిపోయి యుద్ధంలో లీనమైపోయాడు. కొంత సమయం తరువాత మరల యుద్ధం అతనిని బాధించడం వలన ఆందోళన చెందుతూ అతడు మరల తులైహా వద్దకు వచ్చాడు. వచ్చి నీవు నాశనమైపోతే జిబ్రాయీల్ ఇంకా నీ వద్దకు రాలేదా? అని అడిగాడు. అందుకు అతడు దేవుని ప్రమాణం! నా వద్దకు రాలేదు అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఉయయ్యినా కూడ ప్రమాణం చేస్తూ ఇంకెప్పుడు వస్తాడు? మరో ప్రక్క మనం ఓడిపోతున్నాము అని నిరుత్సాహంతో అడిగాడు. ఆ తరువాత మరల యుద్ధ మైదానంలోకి చేరి యుద్ధం చేయసాగాడు. ఈ సారి కూడ అతనికి అపజయం కనిపిస్తుండగా అతడు మరల తులైహా వద్దకు వచ్చి నీ వద్దకు ఇంకా జిబ్రాయీల్ రాలేదా? అని అడిగాడు. అందుకు తులైహా హాఁ వచ్చాడు అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఉయయ్యినా జిబ్రాయీల్ ఏమని చెప్పాడు? అని అడిగాడు. అందుకు తులైహా అతడు నాతో నీ విసురు రాయి కూడ వారి విసురురాయి వంటిదే. ఒక సంఘటన జరుగుతుంది. నీవు కీర్తించబడుతావు. ఆ ఘటనను నీవు ఎన్నడ మర్చిపోలేవు అని అన్నాడు అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఉయయ్యినా మనస్సులో ఇలా అనుకున్నాడు. అతి త్వరలోనే ఇలాంటి సంఘటనలు తప్పకుండా జరుగబోతున్నాయి. వాటిని నీవు మార్చలేవు లేదా మర్చిపోలేవు. ఆ తరువాత అతడు తన జాతి ప్రజల వద్దకు చేరుకొని ఆ జాతి ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నాడు: ఓ బనూ ఫజ్జారా తెగకు చెందిన ప్రజలారా! దేవుని ప్రమాణంగా తెల్పుచున్నాను ఈ తులైహా అబద్దీకుడు. కావున మీరు వెనుదిరిగి పోండి. అప్పుడు బనూ ఫజ్జారా తెగకు చెందిన సైనికులందరు యుద్ధాన్ని విరమించి ప్రక్కకు త్రప్పుకున్నారు. మిగిలిన వారికి పరాజయం లభించడంతో వారు పారిపోవడం మొదలు పెట్టారు. కొందరు తులైహా చుట్టు ప్రక్కల గుమికూడారు. ఆపై మీరు మాకు ఇచ్చుఆదేశం ఏమిటి? అని అడిగారు. అంతకు ముందే తులైహా తన కోసం ఒక గుర్రాన్ని తన భార్య నవ్వర కోసం ఒక ఒంటెను సిద్ధం చేసుకొని పెట్టుకున్నాడు. అతడు నిలబడి ఎగిరి తన గుర్రంపై స్వారి అయ్యి తన భార్యను కూడ ఒంటెపై స్వారి చేయించాడు. ఆ తరువాత అక్కడి నుండి పారిపోయాడు. అలా పారిపోతూ అతడు తన అనుచరులతో మీలో ఎవరికైతే స్థోమత ఉన్నదో వారందరు నేను చేసినట్లుగా చేయండి, మీ భార్య పిల్లలను కాపాడుకోండి, యుద్ధ మైదానం నుండి పారిపోండి అని ఆదేశించాడు. ఆ తరువాత తులైహా ఖుషియ్యా నగరానికి చెందిన మార్గం గుండా సిరియాకు పారిపోయాడు. అతని అనుచర సమాజం చెల్లాచెదురైనది. వారిలో అనేకులను అల్లాహ్ నాశనం చేశాడు. చాలా మంది చనిపోయారు. మరొక కథనము మేరకు ఈ విధముగా గలదు: తులైహా యుద్ధ మైదానం నుండి పారిపోయి నఖ్అ అనే ప్రాంతంలో బనూ కల్బ్ తెగ వారి వద్ద తల దాచుకున్నాడు. అక్కడి చేరిన తరువాత ఇస్లాంను స్వీకరించాడు. నఖ్అ కూడ తాయిఫ్ నుండి మక్కా సమీపంలోని ఒక నగరం. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. అతడు హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందువరకు బనూ కల్బ్‌లోనే తల దాచుకున్నాడు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 261-262, 264, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 346, సంపుటి 2, పుట 215)

బనూ ఆమీర్ తెగవారిలో సాధారణ వ్యక్తులు, ప్రముఖ వ్యక్తులందరు అతని చుట్టూ కూర్చొని ఉన్నారు. సులైమ్ మరియు హవాజిన్ తెగల పరిస్థితి కూడ ఈ విధముగానే ఉన్నది. ఎప్పుడైతే అల్లాహ్ తాలా బనూ ఫజార మరియు తులైహా లకు దారుణంగా పరాజయము చేకూర్చినప్పుడు ఆయా తెగల వారు మేము ఏ ధర్మమును వీడినామో తిరిగి ఆ ధర్మములోకే చేరుతాము అని ప్రకటిస్తూ బయటికి వచ్చారు. వారే స్వయముగా వచ్చి ఇస్లాంలో చేరినారు. ఆపై మేము అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతున్నాము, కావున మా ధనము మరియు ప్రాణాల విషయంలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త చేసిన తీర్మాణంను శిరసా వహిస్తున్నాము అని ప్రకటించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 260-262, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

తారీఖే తిబ్రికి చెందిన మరొక కథనములో ఈ విధముగా గలదు: బుజాఖా తెగవారు ఓటమి పాలైన తరువాత బనూ ఆమీర్ తెగవారు వచ్చారు. వారు మేము ఏ ధర్మము నుండి బయటికి వచ్చామో ఆ ధర్మములోకే తిరిగి వెళ్ళుచున్నాము అని అన్నారు. హజ్రత్ ఖాలిద్ రజి ఏ విధముగానైతే బుజాఖా తెగవారి నుండి అనగా అసద్ మరియు ఘత్ఫాన్ మరియు తే తెగల వారినుండి బైఅత్ ఒప్పందంను తీసుకున్నారో అదే విధముగా బనూ ఆమీర్ వారి నుండి కూడ బైఅత్ తీసుకున్నారు. వారందరు ఇస్లాంను స్వీకరిస్తున్నాము అనే షరతుపైనే విధేయతను అంగీకరించారు. ఆ బైఅత్ పదాలు ఈ విధముగా గలవు. మీ నుండి అల్లాహ్ తాలా యొక్క వాగ్దానాలు మరియు లెక్కల మేరకు తీసుకోబడును. మీరు తప్పకుండా అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా విశ్వసించెదరు. తప్పకుండా నమాజ్‌ను సల్పుదురు. తప్పకుండా జకాత్‌ను చెల్లించెదరు. ఈ షరతులపై మీరు మీ భార్య పిల్లల వైపు నుండి కూడ బైఅత్ చేయుదురు. అందుకు వారు అవును చేయుదుము అని సమాధానం ఇచ్చారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 210-211, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)

హజ్రత్ ఖాలిద్ రజి అసద్ మరియు ఘత్ఫాన్, హవాజిన్, సులైమ్ మరియు తై తెగల వారితో ధర్మభ్రష్టలైన తరువాత తమ తమ ప్రాంతాలలో ముసల్మానులను అగ్నికి ఆహుతి చేసిన వారిని, ముసల్మానుల శరీర అవయవాలను కోసినవారిని, ఏ కారణం లేకుండా ముసల్మానులపై దాడి చేసిన వారందరిని ముసల్మానులకు అప్పగిస్తాము అనే ఒప్పందాన్ని అంగీకరించనంత వరకు ఎవరి నుండి బైఅత్ తీసుకోలేదు.

ఎవరైతే ముసల్మానులకు నష్టాన్ని కల్గించారో, ఎవరైతే ముసల్మానులన హత్య చేశారో, వారి గృహాలకు నిప్పుపెట్టారో, ముసల్మానులను మంటలో కాల్చివేశారో , ముసల్మానుల శరీర అవయవాలను కోసినారో, ఎవరైతే ముసల్మానులను మంటకు ఆహుతిని చేశారో వారందరిని తమకు అప్పగిస్తామని ఒప్పుకునేంత వరకు హజ్రత్ ఖాలిద్ రజి వారి నుండి బైఅత్ తీసుకోలేదు. ఈ షరతులన్నింటిని విధించారు. మీరు మాకు అప్పగిస్తామని ఒప్పుకున్నప్పుడే మీ బైఅత్‌ను స్వీకరిస్తాము అని తెలిపారు. దోషులందరు, నేరస్తులందరు ప్రవేశపెట్టబడాలి. మొత్తానికి ఆ తెగల వారందరు దోషులందరిని హజ్రత్ ఖాలిద్ రజికు అప్పగించారు. ఆ తరువాతనే హజ్రత్ ఖాలిద్ రజి ఆయా తెగలవారి నుండి బైఅత్‌ను స్వీకరించారు. ఏవరైతే ముసల్మానులపై దౌర్జన్యం చేశారో, ఎవరైతే ముసల్మానులను హింసించారో వారి శరీర భాగాలను కూడ కోసివేయబడ్డాయి, వారిని కూడ అగ్నికి ఆహుతి చేయడం జరిగింది.

(అల్ ఇస్తఖ్సా లి అఖ్‌బారి దూలల్ మఘ్‌రిబుల్ అఖ్సా భాగం 1, పుట 76, ప్రచురణ దారుల్ కుతుబుల్ 1997)

మొత్తానికి ముసల్మానులపై వారు చేసినటు వంటి దౌర్జాన్యానికి ప్రతికార రూపంలో వారిని కూడ శిక్షించడం జరిగింది. ఈ ఆంశాన్ని గత జుమా ప్రసంగంలో వివరించాను.

హజ్రత్ అబూబకర్ రజి సన్నిధిలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వ్రాసిన ఒక లేఖను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఖుర్రా బిన్ హుహైరా మరియు అతని కొందరి సహచరులను త్రాళ్ళతో బంధించారు. ఆ తరువాత ఖుర్రా మరియు అతని సహచరుల ఖైదీలను హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. ఆపై వారు రజి ఈ విధముగా లేఖ వ్రాసారు. బనూ ఆమీర్ వారు ఇస్లాంను వీడిన తరువాత మరల చాలా రోజుల తరువాత ఇస్లాంను స్వీకరించారు. ఏయే తెగలవారితో నేను యుద్ధం చేయవలసి వచ్చిందో, ఏయే తెగల వారితో యుద్ధం చేయకుండానే ఒప్పందం కుదిరిందో వారందరు ముసల్మానులపై దాడులకు పాల్పడిన వారందరిని నాకు అప్పగించనంత వరకు వారి బైఅత్‌ను నేను స్వీకరించలేదు. వారిని అప్పగించిన తరువాత నేను వారందరిని చంపించి వేశాను. ఖుర్రా మరియు అతని సహచరులను మాత్రం మీ సన్నిధికి పంపుచున్నాను.

హజ్రత్ అబూబకర్ రజి కూడ హజ్రత్ ఖాలిద్ రజి పేరున ఒక లేఖ వ్రాసారు. దీనిని గూర్చి నాఫిఅ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజి ఆ లేఖకు ఈ విధముగా సమాధానం వ్రాసారు: నీవు చేసిన పని మరియు నీకు

లభించిన విజయము అన్నింటికి అల్లాహ్ తాలా ఉత్తమ ప్రతిఫలములను అందించుగాకా!. నీవు నీ ప్రతి పనిలో దైవభీతిని కల్గియుండుము. ఇన్నల్లాహా మాఅ అల్లజీన అత్తఖౌ వ్వల్లజీన హుం ముహ్సినూన్ (నహల్:129) నిశ్చయముగా అల్లాహ్ నిష్టాపరులు మరియు ఉపకారులకు తోడుగా ఉంటాడు.

నీవు దైవకార్యములో పూర్తిస్థాయిలో ప్రయత్నించుము. సంతృప్తి చెందకుము. ఎవరైన ఏ ముసల్మానుడినైన హత్యచేసినచో హత్య చేసిన వ్యక్తి నీ చేతికి చిక్కినచో నీవు అతనిని తప్పకుండా హతమార్చుము. ఎంతగా శిక్షించుమనగా అన్యులు ఆ శిక్షను చూసి గుణపాఠంను నేర్చుకోవాలి. అల్లాహ్ ఆదేశాల పట్ల అవిధేయత చూపినవారిని, ఇస్లాం శత్రువులను హతమార్చినచో ఇస్లాంకు ప్రయోజనం చేకూరుచున్నచో వారిని తప్పకుండా హతమార్చుము. ఫలితముగా హజ్రత్ ఖాలిద్ రజి ఒక నెల వరకు బుజాఖా తెగలోనే బస చేశారు. ఆపై శిక్షకు అర్హులైన వారందరిని పట్టుకోవడానికి నలువైపుల వ్యక్తులను పంపించారు. ఆయా వ్యక్తులు వారిని బంధించుకొని తీసుకవచ్చారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 265, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012) అలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆదేశాల మేరకు దోషులందరిని కఠినముగా శిక్షించారు.

ఖుర్రా బిన్ హుహైరహ్ మరియు ఉయయినా బిన్ హిస్‌న లు ఖైదీలుగా మదీనాకు పంపబడిన విషయమును గూర్చి తారీఖే తిబ్రిలో ఈ విధముగా గలదు. హజ్రత్ ఖాలిద్ రజి బనూ ఆమిర్ తెగవారి వ్యవహారాన్ని చక్కబెట్టి వారిని నుండి బైఅత్ తీసుకున్న తరువాత ఉయయినా బిన్ హిస్‌న మరియు ఖుర్రా బిన్ హుహైరాలను ఖైదీలుగా బంధించి హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. వీరు హజ్రత్ అబూబకర్ రజి ముందు ప్రవేశ పెట్టబడినప్పుడు ఖుర్రా ఇలా విన్నవించుకున్నాడు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! నేను ముసల్మానుడిని. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి నా ఇస్లాంకు సాక్ష్యంగా ఉన్నారు. వారు నా వద్దకు ఒక ప్రయాణికుడిగా వచ్చినప్పుడు నేను వారిని నా అతిథిగా స్వీకరించాను. వారికి అతిథి మర్యాదలు చేశాను. వారిని గౌరవించాను. వారిని కాపాడాను. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను పిలిపించి ఆ విషయాన్ని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ అమర్ రజి జరిగిన వృత్తాంతాన్ని వివరించారు. ఖుర్రా తెల్పిన విషయాలన్నింటిని కూడ వారు బలపర్చారు. ఆపై హజ్రత్ అమర్ రజి జకాత్‌కు చెందిన విషయాన్ని గూర్చి తెల్పుచుండగా ఖుర్రా వారితో ఇంతటితో ఆపండి, ఆ తరువాత విషయాన్ని గూర్చి చెప్పకండి అని వేడుకున్నారు. అప్పుడు వారు రజి దేవుడు నిన్ను కరుణించుగాకా! అని అన్నారు. హజ్రత్ అమర్ రజి అలా ఎలా కుదురుతుంది. నేను పూర్తి విషయాన్ని హజ్రత్ అబూబకర్ రజికు వివరిస్తాను అని అన్నారు. అలా వారు రజి ఆ విషయాన్ని గూర్చి వివరించారు. ఖుర్రా జకాత్‌ను గూర్చి ముందుగానే తన అభిప్రాయాన్ని తెలిపాడు. అనగా మీరు జకాత్‌ను వసూలు చేయనిచో అరబ్‌లు మీ మాటను వింటారు అని తెలిపాడు. అనగా జకాత్‌ను సేకరించకూడదని చెప్పాడు. అందుకు హజ్రత్ అమర్ రజి ఇలా అన్నారు. ఒకవిధముగా చూసినచో నీవు అవిశ్వాసుడవైనావు. అందుకు ఖుర్రా అలాగైనచో మీరు జకాత్ కొరకు ఒక సమయాన్ని నిర్ణయించండి. మా ప్రజలు జకాత్ చెల్లించాలా? వద్దా ? అని ఆలోచిస్తాము అని అన్నాడు. హజ్రత్ అబూబకర్ రజి అతనిని క్షమించివేశారు. మొత్తానికి అతని విషయాలన్ని తెలుసుకున్న తరువాత కూడ హజ్రత్ అబూబకర్ రజి అతనికి క్షమాభిక్షను పెట్టారు. అతని ప్రాణాలను కాపాడినారు.

ఉయయినా బిన్ హిస్‌నా రెండు చేతులను మెడకు కట్టివేసిన స్థితిలో మదీనాకు తీసుకవచ్చారు. మదీనా యువకులు అతని శరీరాన్ని ఖర్జూరపు కొమ్మలతో గ్రుచ్చుతున్నారు. ఆపై ఓ అల్లాహ్ శత్రువా! విశ్వసించిన తరువాత నీవు అవిశ్వాసుడవైనావా? అని ప్రశ్నించసాగారు. అందుకు అతడు దేవుని ప్రమాణం! నేను నేటి వరకు ఎన్నడు కూడ అల్లాహ్‌ను విశ్వసించలేదు అని సమాధానం ఇచ్చాడు. హజ్రత్ అబూబకర్ రజి అతనిని కూడ క్షమించి వేశారు. అతనికి కూడ ప్రాణ భిక్ష పెట్టారు. (తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 263-264, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

మరొక రచయిత ఈ విధముగా లిఖించాడు. ఉయయినాను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా సన్నిధిలో ప్రవేశపెట్టారు. హజ్రత్ అబూబకర్ రజి అతడు ఊహించనంత గొప్పగా క్షమాగుణంతో అతని పట్ల వ్యవహరించారు. వారు రజి అతని చేతి కట్లను విప్పమని ఆదేశించారు. ఆ తరువాత అతనిని ప్రాయశ్చిత్తం చేసుకొమ్మని ఆదేశించగా అందుకు ఉయయినా స్వచ్ఛమైన మనస్సుతో ప్రాయశ్చిత్తం చేసుకున్నట్లుగా ప్రకటించాడు. తన తప్పులను అంగీకరించాడు. తనను క్షమించమని వేడుకున్నాడు. ఆ తరువాత అతడు ఇస్లాంను స్వీకరించాడు. ఎంతో గొప్పగా ఇస్లాం నిబంధనలను పాటించాడు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహార శైలి. రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 326, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్, పాకిస్తాన్)

అసత్య ప్రవక్తుత్వ ప్రకటన కారుడు, ద్రోహి అయినా తులైహా అస్‌ది ఇస్లాంను స్వీకరించాడు. ఈ అంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. తులైహా అస్‌ది ఇస్లాం స్వీకరించుటకు గల కారణమేమనగా, అసద్ , ఘత్ఫాన్, బనూ ఆమిర్ తెగల వారు ఇస్లాంను స్వీకరించిన విషయం అతనికి తెలియగానే అతడు కూడ ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత అతడు హజ్రత్ అబూబకర్ రజి నాయకత్వంలో ఉమ్రా చేయడం కోసం మక్కాకు కూడ వెళ్ళాడు. అతడు మదీనా కు సమీపంలో ఉన్నటు వంటి దారి గుండా వెళ్ళుచుండగా అతడే తులైహా అని హజ్రత్ అబూబకర్ రజికు తెలుపడం జరిగింది. హజ్రత్ అబూబకర్ రజి నేను అతనిని ఏమి చేయను? అతనిని విడిచి పెట్టండి, నిశ్చయముగా అల్లాహ్ తాలా అతనికి ఇస్లాం వైపు మార్గదర్శకం చేశాడు కదా అని అన్నారు. తులైహా మక్కాకు చేరుకొని ఉమ్రాను పూర్తి చేశాడు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారి బైఅత్ చేయడానికి వచ్చాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి నీవు ఉక్కాషా మరియు సాబిత్ లను హత్యచేశావు . కావున దేవుని ప్రమాణం నేను ఎన్నడు నిన్ను ఇష్టపడను అని అన్నారు. అందుకు తులైహా ఇలా అన్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! అల్లాహ్ తాలా నా చేతుల మీదుగా వారికి గౌరవాన్ని ప్రసాదించిన ఆ ఇరువురు అనుచరులను గూర్చి ఎందుకు బాధ పడుచున్నారు. వారు అమరులైనారు. పైగా వారు నన్ను వారి చేతుల ద్వారా అవమాన పర్చలేదు. అనగా నేను అవమానించబడలేదు. వారి దాడుల వలన నేను మృతి చెందలేదు. ఒకవేళ మృతి చెందినచో నేను నరకానికి వెళ్ళేవాడిని. కాని నేడు నేను ఇస్లాంను స్వీకరించి అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందేవాడిని అయ్యాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అతని బైఅత్‌ను స్వీకరించారు. ఆపై ఓ మోసగాడా! నీ జాతకరీత్య ఇంకా ఏమి మిగిలియున్నది? అని అడిగారు. అనగా అతడు అంతకు పూర్వం జాతకాలు చూసేవాడు. అనగా నేడు కూడ ఆ జోతిష్య పనులు చేస్తున్నావా? వదిలి వేశావా?. అందుకు అతడు ఒకరి ఇద్దరికి చెప్పుతుంటాను అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత అతడు తన జాతి ప్రజల వద్దకు చేరుకోని అక్కడే స్థిరపడిపోయాడు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 264, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

ఇరాక్ యుద్ధాలలో తులైహా ఈరానీయులకు వ్యతిరేకముగా పోరాడడంలో ఎంతో కీలకమైన పాత్రను పోషించాడు. ముసల్మానుడైన తరువాత ఇరాక్ యుద్ధాలలో పాల్గొన్నాడు. చాలా వీరోచితంగా, ధీరత్వంతో పోరాడినాడు. నహావంద్ యుద్ధంలో అనగా హిజ్రి 21 వ సంవత్సరంలో అమరులైనారు.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ పుట 144, బుక్ కార్నర్ షోరూమ్, బుక్ స్ట్రీట్ జిహ్లుం, పాకిస్తాన్) (అల్ అసాబా ఫిత్తమీజ్ స్సహాబ, సంపుటి 3, పుట 441, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి జఫర్ అనే ప్రాంతం వైపు వెళ్ళడం, ఇదొక ప్రాంతం. అటు వైపు వెళ్ళడం, ఉమ్మే జిమల్ సల్మా బిన్త్ ఉమ్మే ఖిర్‌ఫా వైపు ముందడగు వేయడంను ఉమ్మే జిమల్ గారి పేరు సల్మా బిన్తె మాలిక్ బిన్ హుజైఫా. వీరు తమ తల్లి ఉమ్మే ఖిర్‌ఫా బిన్తె రబిఅను పోలి ఉంటుంది. వీరు గౌరవ మర్యాదలలో తన తల్లిని పోలినట్లు ఉంటుంది. వారి వద్ద ఉమ్మే ఖర్‌ఫా యొక్క ఒంటె ఉండేది.

(తారీఖే తిబ్రి, సంపుటి 2 పుట 265, ప్రచురణ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

ఉమ్మే ఖిర్‌ఫా పరిచయం ఏమిటనగా, ఉమ్మే ఖిర్‌ఫా గారి అసలు పేరు ఫాతిమా బిన్తె రబిఅ. వారు బనూ ఫజారా తెగకు నాయకురాలు. ఈ మహిళ తన శక్తి, సురక్షితమైన చర్యల దృష్ట్యా సాటిలేని మహిళగా పేరు పొందినారు. వారి ఇంట్లో ఎల్లప్పుడు 50 ఖడ్గాలు ఎప్పుడు సిద్ధముగా ఉండేవి. మరియు 50 మంది ఖడ్గవీరులు ఎల్లప్పుడు అక్కడ సిద్ధముగానే ఉండేవారు. వారందరు వారి కుమారులు, మనుమలు. వారి ఒక కుమారుడి పేరు ఖిర్‌ఫా. అతని వలనే వీరికి ఉమ్మే ఖిర్‌ఫా అని పేరు పడింది. నిజానికి వారి అసలు పేరు ఫాతిమా బిన్తె రబీఅ. వీరి ఇళ్ళు ఖురా అనే లోతట్టు ప్రాంతం వైపు ఉండేది. మదీనా నుండి ఈ ప్రాంతం 7 రోజుల

ప్రయాణ దూరంలో ఉన్నది. (పైఘంబరే ఇస్లాం మరియు ఘజ్వాత్ వ సరాయ రచయిత హకీం మహ్మూద్ అహ్మద్ జఫర్ పుట 447, ప్రచురణ షఫీఖ్ ప్రెస్)

ఉమ్మే ఖిర్ఫా వైపు కూడ హిజ్రి 6వ సంవత్సరంలో ఒక యుద్ధం జరిగింది. ఉమ్మే ఖిర్ఫాతో యుద్ధం చేయడానికి గల కారణమేమనగా, ఆమే మదీనాపై దాడి చేసి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయాలని పన్నాగం పన్నింది. ఈ అంశంను గూర్చి ఒక రచయిత ఇలా వ్రాసాడు. ఒకసారి ఆ మహిళ తన కుమారులు, మనుమలతో కూడిన 30 మంది గల ఒక బృందాన్ని సిద్ధం చేసింది. ఆపై మదీనాపై దాడి చేసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుమని వారికి ఆదేశించింది. అందుకే ముసల్మానులు ఆ అలజడికి కారకురాలైన మహిళను ఆమే అవిశ్వాస మజలీకి చేర్చినారు.

(జియాన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, రచయిత పీర్ ముహమ్మద్ అక్రం షా లా జహరీ, సంపుటి 4, పుట 121, ప్రచురణ తబ్లీఖే మర్కజ్ ప్రింటర్స్ లాహోర్ హి 1420)

ఆ మహిళతో యుద్ధం చేయడానికి గల రెండవ కారణమేమనగా, హజ్రత్ జైద్ బిన్ హారిస వ్యాపారం కోసం సిరియా వైపు ప్రయాణం కొనసాగించారు. వారి వద్ద ఇతర అనుచరుల వ్యాపార సామాగ్రి కూడ ఉండెను. వీరు ఖురా కొండల ప్రాంతానికి చేరుకోగా, ఫజారా తెగకు చెందిన బనూ బదర్ అనే శాఖ వారు చాలా మంది ఎదురు పడి వారు హజ్రత్ జైద్ రజిను మరియు వారి తోటి వారిని కూడ తీవ్రముగా కొట్టినారు, వారి సామాగ్రిని కూడ దొంగిలించారు. కావున వారు తిరిగి వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో విన్నవించుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దోపిడి దారులను అంతం చేయడం కోసం ఒక సైన్యాన్ని వారితో పంపించారు.

(జియా ఉన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, పీర్ ముహమ్మద్ అక్రం షా లాజహరీ, సంపుటి 4, పుట 120, ప్రచురణ జియాఉల్ ఖుర్ఆన్ పబ్లికేషన్స్ లాహోర్)

ఉమ్మే ఖిర్ఫా కుమార్తే ఉమ్మే జిమిల్ సల్మా సంఘటన ఇలా గలదు. ఘత్ఫాన్ , తై, సులైం మరియు హవాజిన్ తెగలకు చెందిన వారిలో కొందరు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి చేతుల మీదుగా బుజాఖాలో ఓటమిని చవిచూశారో వారు పారిపోతూ పారిపోతూ ఈ ఉమ్మే జిమల్ సల్మా బిన్త్ మాలిక్ వద్దకు చేరుకున్నారు. అప్పుడు ఆమే వారితో కలిసి ముసల్మానులతో యుద్ధం చేసి తమ ప్రాణాలను సైతం అర్పించుతానని ప్రతిజ్ఞ పూనింది. కాని తరువాత కాలంలో ఆమే స్వయముగా వెనుకకు తగ్గింది.

(సీరత్ సయ్యదినా సిద్దీఖ్ అక్బర్ రజి మన్సబ్ బ ఉస్తాజ్ ఉమర్ అబున్నసర్, పుట 610, ముష్తాఖ్ బుక్ కార్నర్ ఉర్దూ బాజార్ లాహోర్)

ఘత్ఫాన్ తెగకు చెందిన వారిలో పారాజయం పాలైన ప్రజలు జఫర్ ప్రాంతంలో ఏకమయ్యారు. ఈ జఫర్ ప్రాంతం బస్రా మరియు మదీనా మార్గంలోని ఒక ప్రాంతం పేరు. ఈ ప్రాంతం హవ్వాబ్ కు సమీపంలో ఉన్నది. ఈ హవ్వాబ్ కూడ మదీనా మరియు బస్రాల మార్గంలో నే ఉన్నది. అక్కడ ఒక బావి ఉన్నది. అక్కడ ఉమ్మే జిమిల్ సల్మా వారి ఓటమిపై వారి పౌరుషాన్ని రెచ్చగొట్టింది. యుద్ధం చేయమని ప్రోత్సహించింది. ఆపై ఆమే స్వయముగా అనేక తెగలలో పర్యటిస్తూ వారందరిని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో యుద్ధం చేయడానికి సంసిద్ధం చేసింది. ఫలితముగా వారందరు ఆమే వద్దనే ఏకమయ్యారు. యుద్ధం చేయడం కోసం ఊగిపోసాగారు.

ఈ మహిళ ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొట్టసాగింది. ఓటమికి గురైన వారందరు నలువైపుల నుండి ఆమే వద్దకే చేరుకునే వారు. అంతకు ముందు ఉమ్మే ఖిర్ఫా జీవితంలో ఈ ఉమ్మే జిమిల్ సల్మా ఖైదీ చేయబడి హజ్రత్ ఆయిషా రజి భాగంలో వచ్చింది. కాని వారు రజి ఆ మహిళను విడిచి పెట్టారు. కొన్ని రోజులు ఈ మహిళ వారి రజి వద్దనే ఉండి ఆ తరువాత తమ జాతి ప్రజల వద్దకు చేరుకున్నది. అక్కడికి చేరుకొని ఇస్లాంను వీడింది.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 211, జికర్ రద్దతు బనీ ఆమీర్, వ హవాజన్, వ సులైం, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)

(అల్ ముఅజముల్ బల్దాన్, సంపుటి 4, పుట 68, సంపుటి 2, పుట 360)

హజ్రత్ ఖాలిద్ రజికు ఈ సమాచారం తెలిసూ సమయానికి వారు దోషులను పట్టుకోవడం, జకాత్ వసూలు చేయడం, ప్రజలకు ఇస్లాం సందేశాన్ని చేరవేయడం, ప్రజలకు సౌకర్యాలను కల్పించడం వంటి ప్రధాన కార్యక్రమలలో నిమగ్నమై ఉన్నారు. అట్టి సమయంలో వారు ఉమ్మే జిమిల్ సల్మాను ఎదురించుటకు బయలుదేరినారు. అప్పటి వరకు ఆమే కీర్తి ప్రతిష్టలు, బలాబలాలు పెరిగిపోయాయి. అంతేగాకుండా వ్యవహారం తీవ్రరూపాన్ని దాల్చింది. కావున హజ్రత్ ఖాలిద్ రజి ఆమేను మరియు ఆమే మద్దతు దారులతో యుద్ధం చేయడానికి బయలుదేరినారు. చాలా భయంకరమైన యుద్ధం జరిగింది. ఉమ్మే జిమిల్ సల్మా ఆ సమయంలో తన తల్లి వలే ఎంతో వైభవంగా తన తల్లి ఒంటెపై స్వారి చేస్తున్నారు. ఇరుపక్షాల మధ్య భీకర యుద్ధం జరిగింది. ఉమ్మే జిమిల్ ఒంటెపై కూర్చొని రెచ్చగొట్టు ప్రసంగాలు చేస్తూ సైన్యాన్ని యుద్ధానికి ఉత్సాహపరుస్తుంది. ధర్మభ్రష్టలు కూడ ప్రాణాలను పణ్ణంగా పెట్టి యుద్ధం చేస్తున్నారు. ఉమ్మే జిమిల్ ఒంటెకు చుట్టు ప్రక్కల మరొ 100 ఒంటెలు ఉన్నాయి. వాటిపై గొప్ప గొప్ప వీరులు ఉన్నారు. ఎంతో సహసంతో వారు ఉమ్మే జిమిల్‌ను కాపాడుతున్నారు. ముసల్మానుల గుర్రపు సైనికులు ఉమ్మే జిమిల్ వద్దకు చేరడానికి అన్ని ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. కాని వారి శత్రువులు ప్రతి సారి వారిని వెనుకకు త్రోసివేసేవారు. మొత్తం 100 మందిని అంతమొందించిన తరువాత ముసల్మానులు చివరికి ఉమ్మే జిమిల్ ఒంటె సమీపంనకు చేరుకున్నారు. అక్కడి చేరుకోవడంతోనే వారు ఒంటె కాళ్ళను కోసివేసి ఆపై ఉమ్మే జిమిల్ అంతమొందించారు. ఆమే సైన్యం ఆమే ఒంటె క్రిందపడిపోవడం, ఆమే కూడ హత్య చేయబడడంను చూసి ధైర్యాన్ని కోల్పోయారు, మతిస్థిమితం లేని వారి వలే నలువైపులకు యుద్ధ మైదానం నుండి పారిపోసాగారు. అలా ఆ అల్లరి మూకల విపత్తు చాల్లారిపోయింది. అరబ్ ద్వీప ప్రాంతపు ఈశాన్య భాగంలో ధర్మభ్రష్టత, తిరుగుబాటు వంటి చర్యలన్ని అంతమొందాయి.

(హజ్రత్ అబూబకర్ సద్దీఖ్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 156–157, ప్రచురణ బుక్ కార్నర్ జీలం)

హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ అబూబకర్ రజికు విజయంను గూర్చిన శుభవార్తను అందించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 265, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

హజ్రత్ అబూబకర్ రజిను గూర్చిన ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ . నేడు ఇక్కడితోనే ముగిస్తున్నాను.

ఇప్పుడు నేను ఇద్దరు మృతులను గూర్చిన ప్రస్తావన చేయుదును, జుమా తరువాత వారి జనాజ నమాజ్‌ను చదువించెదను.

మొదటి జనాజ సాబిరా భేగం సాహెబా భర్త రఫీఖ్ అహ్మద్ భట్ గారు సియాల్కోట్ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. మృతురాలిని గూర్చి వారి కుమారుడు ఇలా వ్రాసారు. నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పేవారు, తహజ్జుద్ నమాజ్‌ను సల్పేవారు, దుఆలు చేసేవారు, ఆతిథ్య మర్యాదలు చేసేవారు, పేదల పెన్నిది. ఉత్తమ స్వభావురాలు, ఖిలాఫత్‌తో గట్టి అనుబంధం గలదు. అభిమానం గలదు. పూర్తి శ్రద్ధతో జుమా ప్రసంగాలను వినేవారు, జీవిత సమర్పితులను చాలా గౌరవించేవారు. వారి మరొక కుమారుడు నసీం భట్ కాడోనా నైజీరియాలో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. జమాఅత్ సేవలో ఉండడం వలన తమ తల్లి జనాజలో పాల్గొనలేక పోయారు. అందుకే వారి జనాజను చదివించు చున్నాను. మృతురాలి కుటుంబం మొత్తం, మృతురాలి భర్త , కుమారులు, కుమార్తేలు, మనుమలు , మనుమరాళ్ళు జమాఅత్‌కు సేవ చేయుటలో ఎల్లప్పుడు ముందుండేవారు.

రెండవ ప్రస్తావన సిరియా రషీద్ సాహెబా గారిది. మృతురాలు రషీద్ అహ్మద్ బాజ్వా గారి శ్రీమతి. 20 ఏప్రిల్ 2022న వీరు కెనడాలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఈమే కూడచాలా పుణ్యాత్మురాలు. నిష్కాపరతురాలు. దుఆలు చేయువారు, పేదల పెన్నిది, ఆతిథ్య మర్యాదలు చేయువారు, అందరితో కలిసి మెలసి ఉండేవారు. చాలా కాలం వరకు వీరికి సదర్ లజ్నా ఇమా అల్లాహ్‌గా సేవలందించు భాగ్యము లభించినది. పిల్లలకు ఖుర్ఆన్ నేర్పించే భాగ్యము వారికి చాలా లభించింది. ఆ తరువాత వారు రబ్వాకు వచ్చారు. వారు తమ పిల్లల విద్యాభ్యాసం మరియు జమాఅత్ శిక్షణ కోసం తమ ఆస్తులన్నింటిని అమ్ముకోని రబ్వాకు వచ్చారు. రబ్వాలో ఒక ఇంటిని నిర్మించుకున్నారు. మృతురాలు వసియ్యత్ చేశారు. వీరి కుమారుడు కూడ రబ్వాలో మురబి సిల్‌సిల్‌గా సేవలందిస్తున్నారు, వీరి ఒక కుమార్తే కూడ మురబ్బి సిల్‌సిలా గారి శ్రీమతి.

అల్లాహ్ తాలా ఇరువురి పట్ల కరుణా దృక్పథంతో వ్యవహరించుగాకా!, వారిని అనుగ్రహించుగాకా!, వారి పిల్లలకు, వారి వారసులకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!. (ఆమీన్)

### దైవ మార్గంలో ఖర్చు చేయడం:-

(గత సంచిక తరువాత)

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: " దేవుని మార్గంలో ఖర్చు చేసిన వ్యక్తికి, ఫలితముగా ఏడు వందల రెట్లు అధికముగా ప్రతిఫలమును అందించును."

**(తిర్మిజి, బాబ్ ఫజల్ అన్నఫకతు ఫి సబీలిల్లాహి)**

మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు: " సత్కార్యములన్నింటిలో ఉత్తమమైన సత్కార్యము దాన ధర్మాలు చేయుట."

**(అల్ ముఅజిముల్ కబీర్ లిల్ తిబ్రాని, హదీస్ సంఖ్య 12663, కన్జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16015)**

మరొక హదీస్‌లో ఇలా గలదు: " ప్రతి రోజు ఉదయం ఇరువురు దేవదూతలు అవతరించెదరు, వారిలో ఒకరు ఓ అల్లాహ్! దైవ మార్గములో ఖర్చు చేయువారికి శ్రేష్టమైన ప్రతిఫలములను సమకూర్చుము, మరియు వారి అడుగుజాడలో నడుచువారిని కూడ పుట్టించుము. అని, రెండవ దూత ఓ అల్లాహ్! ధనమును నిల్వచేయు వారిని వినాశనం చేయుము, అనుగ్ర రహితులను చేయుము. అని దుఆలు చేయుదురు. "

**(బుఖారి, కితాబుజ్జకాత్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా, ఫ ఇమ్మా మన్ అతా వత్తఖా, అల్లాహుమ్మ అఅత మున్‌ఫిఖ్ మాల ఖలఫన్)**

(ఉత్తమమైన, సంస్కారవంతమైన సంతానంను పొందని వారికి ఈ హదీస్‌లో ఒక గొప్ప హితబోధ గలదు. ఓ పరీక్షించే వారలారా! ఈ చిట్కాను కూడ పరీక్షించి చూడు.)

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: " దేవుని మార్గంలో ఖర్చు చేసి, దేవుని వద్ద భద్రపరుచుకున్నదే మీ అసలైన సంపద. మిగిలిన సంపద అంతయు మీ వారసులదే."

**(ముస్లిం కితాబు జ్జకాత్ బాబ్ బయాన్ అన్న అఫజల్ సద్‌ఖతు అస్సహీహు అశ్శహీహు హదీస్ సంఖ్య 2383)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: " ముసల్మాను వ్యక్తి దాన ధర్మాలు చేసినచో అతని ఆయుష్షు పెరుగును. నీచ మరణం నుండి కాపాడబడును." **(కన్జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16062)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: " ప్రతి సమాజానికి ఒక పరిశీలన గలదు, నా సమాజం మాత్రం ధనముతో పరిక్షించబడును."

**(తిర్మిజి కితాబుజ్జుహద్, బాబ్ మా జాఅ అన్ ఫితునతి హాజల్ ఉమ్మతి ఫిల్ మాలి.)**

మరల ఇలా గలదు: " దైవ మార్గములో లెక్క పెట్టుచు ఖర్చు చేయకుము, అలా చేసినచో అల్లాహ్ తాలా కూడ మీకు లెక్క ప్రకారముగానే ప్రతిఫలమును ఇచ్చును. మీ ధన సంచులను లోభితనంతో మూటలు కట్టి దాచుకోకుము, అలా చేసినచో అవి అలానే కట్టి పడి ఉండును. కావున మీకు సాధ్యమైనంత వరకు విశాల భావనతో ఖర్చు చేయుము."

పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లో లభించే మార్గదర్శనమును పరిశీలించినచో దైవ సామిప్యమును, దైవ ప్రీతిని పొందుటకు కావలసిన ఖచ్చితమైన, నమ్మకమైన మార్గం కేవలం ఆర్ధిక త్యాగం చేయడమే నని స్పష్టముగా తెలుస్తుంది. ఆ ఆర్ధిక త్యాగాల వలన త్యాగము చేయువారికి ఒకవైపు అల్లాహ్ ప్రీతి లభించడంతో పాటు, మరోవైపు అలాంటి స్వచ్ఛమైన దైవ దాసులకు ఈ ప్రపంచములోనే దయామయుడు, కరుణా మయుడైన అల్లాహ్ అధికముగా అనుగ్రహించడం మొదలు పెట్టును. తన సన్నిధి నుండి వారి ఒడిని తన అనుగ్రహములతో నింపును. అసంఖ్యాకముగా అనుగ్రహించును. వారి కష్టాలను, బాధలను దూరం చేయును. వారి జీవితంలోనే శుభములను చేకూర్చును. ఇవియే గాకుండా వారికి వారి జీవితంలోనే స్వర్గమయమైన జీవితమును ప్రసాధించును. అంతేగాకా స్వయముగా తానే వారి సంరక్షణ బాధ్యతలను చేపట్టును. వారి అవసరాలను తీర్చును. ఆర్ధిక త్యాగం చేయువారికి పరలోకములో స్వర్గం అనుగ్రహించెదనని ఖచ్చితమైన వాగ్దానము అల్లాహ్ చేసినాడు. అందులో ఎలాంటి సంశయం లేదు.

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖురూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క పవిత్ర ఉపదేశములు:**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో, బోధనలలో దైవ మార్గంలో ఖర్చు చేయు విషయంను గూర్చి ఎంతో విపులీకరించిరి. అంతేగాకుండా తమ అనుచరులకు దాని ప్రాముఖ్యత మరియు ప్రాధాన్యత, ఆవశ్యకతను గూర్చి తెలియజేస్తూ ఈ మార్గంలో ముందుకు రావాలని సూచించడం జరిగింది. ఆ అనంత సంపధలో నుండి కొన్నింటిని ఉదాహరణగా నేను మీ ముందు ప్రస్తావించెదను.

విజ్ఞానము, వివేకము, ఆధ్యాత్మిక ప్రభావం దృష్ట్యా ఆ ఉపదేశములకు ఎంతో ప్రాధాన్యత గలదు. కావున వాటికి తమ హృదయంలో చోటు కల్పించేవారి అవసరం మాత్రమే నేడు గలదు. వారు (అ) ఇట్లనిరి: " అల్లాహ్ తాలా మార్గంలో తమ శక్తి సామార్ధ్యములన్నింటిని జీవం ఉన్నంత కాలము అర్పించడమే స్వచ్ఛమైన ఇస్లాం. సత్ఫలితముగా పావనమైన జీవితంనకు అర్హులగుదురు గాకా!.

(అల్ హకం, సంపుటి 4, సంఖ్య 29, తేది ఆగస్టు 16, 1900. పుట 3, మల్ఫూజాత్ సంపుటి 2, పుట 90)

" స్వచ్ఛముగా భోగభాగ్యముల నిచ్చువాడు అల్లాహ్‌యే. అతనిపై నమ్మకంను కల్గి ఉన్న వ్యక్తి ఏనాడు సిరిసంపదల నుండి దూరం కాడు. అతడు వివిధ మార్గాల ద్వారా, వివిధ ప్రాంతాల నుండి తనపై మక్కువను పెంచుకునే వారికి సిరిసంపదలను అందించును. నాపై నమ్మకంను కల్గిన వారికి, నాపై విశ్వసనీయత ఉన్నవారికి నేను ఆకాశము నుండి వర్షింపజేయును. వారి పాదాల క్రింది నుండి బహిర్గతము చేయుదును. అందుకే ప్రతి ఒక్కరు దేవునిపై నమ్మకమును పెంచుకోవాలి. "

( మల్ఫూజాత్ సంపుటి 9, పుట 360)

" ఏ వ్యక్తి...... అత్యవసర కార్యములలో ధనమును ఖర్చు చేయు వ్యక్తి ధనములో తరుగుదల వచ్చునని నేను భావించడం లేదు. పైగా అతని ధనములో శుభములు కల్గును. అందుకే అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకొని, పూర్తి సుగుణాలతో, ధైర్యముతో, సహసంతో ముందుకు సాగగలరు, ఇదే దైవ మార్గంలో ఖర్చు చేయు సరైన సమయం. ఆ తరువాత వచ్చు కాలంలో ఒక బంగారు పర్వతమును దైవ మార్గములో ఖర్చు చేసినను నేడి చేసిన కొన్ని పైసల త్యాగమునకు అది సరితూగదు. .... తమ ప్రియమైన ధనమును అతని మార్గములో ఖర్చు చేయువారే ఈ జమాఅత్‌లో చేరిన వారని భావించబడునని అల్లాహ్ తాలా నిశ్చయముగా పదే పదే తెలుపెను.

మీరు ఒకే కాలములో ధనమును మరియు దేవున్ని రెండింటిని ప్రేమించడం అనేది సాధ్యము కాని విషయం. కేవలం ఒకదానిని మాత్రమే ప్రేమించగలరు. కావున అల్లాహ్‌ను ప్రేమించు వారే అదృష్టవంతులు. ఒకవేళ ఎవరైనా మీలో దేవున్ని ప్రేమించి, అతని మార్గంలో ధనమును ఖర్చు చేసినచో అతని ధనములో ఇతరుల కన్న అధికముగా సంవృద్ధి కల్గునని నేను

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

భావిస్తున్నాను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు. అది కేవలం దేవుని అనుమతితో వచ్చును. కావున దేవుని కోసం తన ధనములో కొంత భాగాన్ని వదిలి వేయువారు తప్పకుండా ఆ భాగమును తిరిగి పొందెదరు. కాని ధనమును ప్రేమించి, దైవ మార్గంలో చేయవలసిన సేవ చేయని వ్యక్తి ఒకరోజు తప్పక తన సర్వస్వంను కోల్పోవును.

మీ ప్రయత్నాల వలన ధనము వచ్చునని ఆలోచించకుము. అది కేవలం దేవుని అనుమతితోనే వచ్చునని గుర్తుంచుకొనుము. అదే విధముగా మీరు కొంత ధనమును అతని మార్గంలో ఖర్చు చేసి, లేదా ఏదేని కార్యమును నెరవేర్చి అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై ఉపకారము చేశానని భావించుకొనకుము. అతడు మీకు సేవ చేయు భాగ్యము కల్పించడమే అతడు మీకు చేసిన ఉపకారమని తెలుసుకొనుము. అల్లాహ్ మీ సేవలకు అతీతుడని నేనే పదే పదే తెల్పుచున్నాను. అతడు మీకు సేవచేయు అవకాశమును కల్పించడమే అతని అనుగ్రహము. (మజ్మూఅ ఇస్తిహారాత్, సంపుటి 3, పుట 497-498)

" లోభితనం, విశ్వాసం రెండు ఒకే హృదయంలో ఏకము కాలేవని నేను నమ్ముచున్నాను. స్వచ్ఛమైన మనస్సుతో అల్లాహ్‌ను విశ్వసించు వ్యక్తి కేవలం తన ఇనుప పెట్టెలో దాచుకున్న ధనమును తన ఆస్థిగా భావించడు. అతడు దేవుడిచ్చిన సంపదలన్నింటిని ఆస్థిగానే భావించును. సూర్యకిరణాల వలన అంధాకారం తొలిగిపోయినట్లుగా అతని లోభితనం కూడ దూరం మగును..... ఆ సమయంలో మీరు ఏదేని సత్కార్యము చేసినను, లేదా ఆ సమయంలో ఏదేని సేవ అందించినను. తమ విశ్వసనీయతపై ముద్రను వేసుకున్న వారగుదురు. ఫలితముగా మీ వయస్సు పెరిగి పోవును. మీ సిరిసంపదలలో శుభములు కల్గును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 3, పుట 498)

" నేడు ఇస్లాం ధర్మమునకు ప్రాణం పోయడమే నా దృష్టిలో ముఖ్యమైన కర్తవ్యము. ఇస్లాంకు అన్ని రకాల సేవల అవసరం గలదు. దాని అవసరాల రీత్య మనము మరే అవసరానికి ప్రాధాన్యతను ఇవ్వలేము. ...... నేడు అత్యవసరముగా మనము చేయవలసినదేమనగా సాధ్యమైనంత వరకు, శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు ఇస్లాంకు సేవ చేయడమే. ఇస్లాం పునర్జీవనం కోసం సాధ్యమైనంతగా ఖర్చు చేయవలసి ఉండును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 327)

" తమను తాము బైఅత్ చేసిన వారిలో లేక్కించుకొను వారందరు నేడు తన ధనముతో ఇస్లాంకు సేవ చేయగలరు. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి తనకు సాధ్యమైనంత వరకు సహాయము చేయవలెను. తద్వారా అల్లాహ్ తాలా కూడ వారికి సహాయం అందించును. .... ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత అతని సేవ ద్వారానే గుర్తించబడుతుంది. ప్రియులారా! ఇది ధర్మము కొరకు, ధార్మిక లక్ష్యాల కోసం సేవ చేయు సమయం. ఈ అవకాశమును అదృష్టముగా భావించుము. దీనిని వదులుకున్నచో మరెన్నడు అవకాశం లభించదు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజయిన్ సంపుటి 19, పుట 83)

" ధనమును అతిగా ప్రేమించకుము. ఎందుకనగా మీరు ధనమును వీడనిచో ధనము మిమ్ము వీడు సమయం వచ్చును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి3, పుట 318)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

## సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మని పర్యటన (2013)

24 జూన్ 2013 సోమవారం (గత సంచిక తరువాత)

**6-గౌ॥ ముహమ్మద్ ఇబ్రాహీం బావర్చి గారు (జర్మని)** . వీరు 9 జూన్ 2013న 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మియాం అల్లాహ్ దత్తా గారి మనవడు. మరియు గౌ॥ అలం ద్దీన్ అమరులు గారి కుమారుడు. వీరు చాలా గొప్ప వంటమనిషి. వీరికి వివిధ సందర్భాలలో నలుగురు ఖలీఫాల కోసం భోజనం తయారు చేయు భాగ్యము కూడ లభించింది. అదే విధముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వంశీయుల ఇళ్ళలో కూడ వంటలు వండుతూ సేవలు చేసేవారు. వీరు గౌ॥ మౌలాన జలాలొద్దీన్ ఖమర్ ముబల్లిఘ్ సిల్‌సిల్ (అరబ్ ప్రాంతం) గారి తమ్ముడు. వీరు వసియ్యత్ యొక్క శుభప్రదమైన వ్యవస్థలో కూడ పాల్గొన్నారు.

**7-గౌ॥ షరీఫా బేగం గారు. (తండ్రి గౌ॥ మియాం అలంద్దీన్ అమరుల రబ్వా గారు)** వీరు 26 మే 2013న పాకిస్తాన్‌లో మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మియాం అల్లాహ్ దత్తా గారి మనుమరాలు. వీరు చాలా సంవత్సరాలుగా లజ్నా ఇమా అల్లాహ్ మర్కజీయ రబ్వాలోని మిస్బాహ్ కార్యాలయంలో సేవలందించు భాగ్యాన్ని పొందారు. వీరు కొన్ని వందల మంది పిల్లలకు ఖుర్‌ఆన్ మజీద్‌ను చదవడం నేర్పించారు. మృతురాలు వసియ్యత్ వంటి శుభప్రదమైన వ్యవస్థలో పాల్గొన్నారు. వీరు మౌలాన జలాలొద్దీన్ ఖమర్ ముబల్లిఘ్ సిల్‌సిలా (అరబ్ ప్రాంతం) గారి చెల్లెలు.

**8-గౌ॥ సర్దార్ నాసిరొద్దీన్ సామి గారు (తండ్రి సర్దార్ మిస్బాహ్ ఉద్దీన్ సామి రబ్వా గారు)** వీరు 17 మార్చి 2013లో 82 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు చాలా ధార్మికపరుడు. ఆతిథ్య స్వభావం గలవారు. సిల్‌సిలా యొక్క సేవకుడు. వీరు మరి జమాఅత్‌కు సదర్‌గా సేవలందించు భాగ్యాన్ని పొందారు. వీరికి ఆ మధ్య కాలంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారికి సేవలందించు భాగ్యాము కూడ లభించినది. పదవి విరమణ తరువాత వీరు తమ తండ్రి, తాతాల నాటి స్వస్థలమైన చిన్యాట్‌కు మకాం మార్చారు. ఆ తరువాత 2012లో వీరు రబ్వాకు వలస వెళ్ళారు.

**9-గౌ॥ చౌద్రీ నజీర్ అహ్మద్ గారు (ముజఫర్ ఘడ్).**

వీరు 3 మార్చి 2013న 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు చాలా స్వచ్ఛత గలవారు, అంకిత భావం గలవారు. మరియు జమాఅత్ కొరకు ఉత్సాహవంతముగా సేవలు చేయువారు. వీరికి ఖాయిద్ మజ్లిస్‌గా, జయీన్ అన్సారుల్లాహ్ మరియు సెక్రటరి మాల్‌గా చాలా కాలం సేవలందించు భాగ్యంను పొందారు. ఫుర్ఖాన్ బటాలియన్‌లో కూడ సేవలందించు అవకాశాన్ని కూడ పొందారు. 1974 నాటి అత్యవసర పరిస్థితులలో వీరిని చాలా ఘోరంగా కొట్టారు. వీరి దుకాణంనకు నిప్పు అంటించారు. అయినా కూడ వారు ఆయా పరిస్థితలును ఎంతో ఓర్పుతో సహనంతో భరించారు. మృతుడు వసియ్యత్‌కూడ చేశారు.

**10-గౌ॥ ఆయిషా సిద్ధీఖా గారు (బెల్జియం)** వీరు 25 మే 2013న చాలా కాలం అనారోగ్యంగా ఉన్న తరువాత మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1977వ సం॥లో లజ్నా ఇమా అల్లాహ్ బెల్జియం యొక్క శాఖను ప్రారంభించిన రోజులలో వీరికి ప్రథమ సదర్ లజ్నాగా సేవలందించు భాగ్యము లభించినది. మృతురాలు గౌ॥ సఫదర్ అలీ ఖాన్ గారు (కరాచి) గారి కుమార్తే. మరియు గౌ॥ నాసిర్ జావేద్ ఖాన్ గారి (లండన్) సోదరి.


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

అల్లాహ్ తాలా మృతులందరిని కరుణించుగాకా! వారి స్థాయిలను, అంతస్థులను పెంచుగాకా! వారి కుటుంబ సభ్యులందరికి ఓర్పు సహనంను ప్రసాదించుగాకా!. (ఆమీన్)

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 26, జులై 2013ను ఆధారం చేసుకొని)

**మోర్ఫ్లేడెన్ – వల్ డార్ఫ్‌కు హుజూర్ అన్వర్ గారి ఆగమనం మరియు అభిమానపూర్వకమైన ఘనస్వాగతం.**

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 4:10 ని॥లకు ప్రయాణం సాగించుటకు బయటికి వచ్చారు. ముందుగా దుఆ చేయించారు. ఆపై భృందం వాల్ డార్ఫ్ నగరానికి బయలుదేరింది. ప్రాంక్ ఫార్ట్ నుండి వాల్ డార్ఫ్ నగరం యొక్క దూరం 32 కిలో మీటర్లు. సుమారు 20 నిమిషాల ప్రయాణం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వాల్ డార్ఫ్ నగరానికి చేరుకున్నారు. ప్రాంతీయ జమాఅత్‌కు చెందిన పురుషులు, స్త్రీలు, యువకులు, వృద్దులు , పిల్లలు అందరు ఉదయం నుండే తమ ప్రియతమ ఖలీఫా గారి శుభప్రదమైన ఆగమనం కోసం ఏర్పాట్లు చేయసాగారు. వారి కోసం ఈ రోజు పండుగ రోజు కంటే తక్కువేమి కాదు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు శుభప్రదమైన పాదం వారి ప్రాంతంలో మొదటి సారిగా పడుచుండెను. ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంతో నిండిపోయారు. ప్రతి ఒక్కరు తమ ప్రియ ఖలీఫా కొరకు ఎదురు చూడసాగారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ వాహనంలో నుండి బయటికి రాగానే జమాఅత్ సభ్యులు అభిమానంతో ఒక్కసారిగా నినాదాలు చేశారు. బాలబాలికలు తమ చేతులలో అహ్మదియ్య పతాకంను జర్మని జాతీయ పతాకంను పట్టుకొని గాలిలో ఊపుతూ దుఆలతో కూడిన ఉర్దు పద్యాలను మరియు స్వాగతింపుకు చెందిన పద్యాలను ఆలపించసాగారు. పిల్లలు పెద్దలుతమ చేతులను పైకి ఎత్తి తమ ప్రియతమ ఖలీఫాను ఆహ్వానించసాగారు. మహిళలు కూడ తమ ఆధ్యాత్మిక తండ్రిని కనులారా చూడు భాగ్యాన్ని పొందుతూ ఆనందించసాగారు.

ప్రాంతీయ జమాఅత్ అమీర్ గారు గౌ॥ అక్రమం ఖాన్ గారు మరియు ప్రాంతీయ ముబల్లిఘ్ గౌ॥ ముబారక్ అహ్మద్ తన్వీర్ గారు మరియు జాతీయ సెక్రటరీ జాయిదాద్ గౌ॥ ఫైజాన్ అహ్మద్ ఖాన్ గారు హుజూర్ అన్వర్‌ని సాధరముగా స్వాగతిస్తూ హుజూర్ అన్వర్‌తో కరాచలనం చేయు భాగ్యాన్ని పొందారు.

ఆ సందర్భములో మోర్ఫ్లేడన్ నగర మేయర్ గారైన హెన్జ్ పేటర్ బేకేర్ గారు తమ కొందరు సభ్యులతో ఆ కార్యక్రమములో పాల్గొనుటకు వచ్చారు. మరియు హుజూర్ అన్వర్ గారితో కరాచలనం చేయు భాగ్యాన్ని కూడ పొందారు.

మోర్ఫ్టేడెన్–వాల్‌డోర్ఫ్ లో "మస్జిద్ బైతు స్సుబ్‌హాన్ " యొక్క శంఖుస్థాపన యొక్క కార్యక్రమము.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పురుషుల ప్రాంగణంలోకి చేరుకున్నారు. అక్కడ ఈ కార్యక్రమము నిర్ణయిత సమయంన ఖుర్‌ఆన్ మజీద్ పారాయణంతో ప్రారంభం కాగా, గౌ॥ లుఖ్మాన్ సాఖిబ్ గారు పారాయణం చేశారు. ఆ తరువాత జర్మనీ భాషలో గౌ॥ ముహమ్మద్ అలీ షాహిద్ గారు అనువాదంను చదివి వినిపించారు. ఆ తరువాత మహమూద్ అహ్మద్ ఖాన్ గారు ఉర్దూలో అనువాదంను వినిపించారు.

**జర్మనీ అమీర్ గారి పరిచయ ప్రసంగం:–**

ఆ తరువాత గౌ॥ అబ్దుల్లాహ్ వాగెస్ హౌజోర్ గారు అమీర్ జమాఅత్ అహ్మదియ్య జర్మనీ తమ పరిచయ ప్రసంగాన్ని ప్రారంభించారు.

ఆ నగరాన్ని గూర్చి పరిచయం చేస్తూ అమీర్ సాహెబ్ జర్మనీ ఇలా అన్నారు: మోర్ఫ్లేడన్ నగరం జిల్లా పరంగా చూసినచో గ్రోబ్ గెరావు పరిదిలోకి వస్తుంది. ఈ నగరంలో 100 జాతులకు చెందిన 35వేల మంది జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నగరానికి చెందిన ప్రజల పేర్లు అధికముగా ఫ్రాన్సీసీ పేర్లతో పోలినట్లు ఉ ండును. ఇందుకు కారణం ఈ నగరానికి కొందరు ఫ్రాన్సీసీకి చెందిన క్రైస్తవులు పునాది వేశారు. వీరు ఫ్రాన్స్ లో తమ ధర్మం వలన తీవ్ర హింసలకు గురై అక్కడి నుండి ప్రస్థానం చేసి జర్మనీలోని ఈ ప్రాంతానికి వచ్చి నివాసంను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కారణం చేతనే ఈ నగరానికి పునాది ఆది నుండి మత స్వేచ్ఛపైనే పెట్టారని చెప్పుకోవడం జరుగుతుంది. నేటి కాలంలో కూడ ఈ నగరంలో మత సామరస్యపు అనేక దృశ్యాలు మనకు కనిపిస్తుంటాయి. ఈ నగరంలో ఒక తుర్కీ మస్జిద్ కూగ ఉన్నది.

విద్యాపరంగా చూసినచో ఈ నగరానికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. ఈ నగరంలోని ఒక పాఠశాలను జర్మనీ రాష్ట్రమైన హెస్సెన్ యొక్క సాంస్కృత పాఠశాలగా చాలా గుర్తింపు గలదు. ఎందుకనగా ఆ పాఠశాలలో చైనీస్, ఉర్దూ వంటి భాషలలో కూడ బోధించడం జరుగుతుంది.

అహ్మదియ్య వ్యక్తులు ఈ నగరంలో 1970 నుండి జీవిస్తున్నారు. నెమ్మది నెమ్మదిగా అహ్మదియ్య జమాఅత్ సభ్యుల సంఖ్య పెరుగుతూ పోతుంది. ప్రస్తుతం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ నగరంలో అహ్మదీయుల సంఖ్య 600లకు పైకి చేరుకున్నది.

ఈ భూమభాగపు వైశాల్యం 1586 ల చతురస్ర మీటర్లు. దీనిని 2 మే 2012లో 5లక్షల యేరోలకు కొనుగోలు చేయడమైనది. ఇక్కడ మస్జిద్ కోసం నిర్మించబడే మీనార్ 16 మీటర్లు ఎత్తు ఉంటుంది. మస్జిద్ యొక్క గోపురపు వ్యాసం 9 మీటర్లు ఉంటుంది. ఈ మస్జిద్ కోసం నిర్మించబడే మీనార్ ఇప్పటి వరకు జర్మనీలో నిర్మించిన మీనార్‌లన్నింటిలోకి ఎత్తైనదిగా ఉంటుంది.

అదే విధముగా మస్జిద్ నిర్మాణంలో స్త్రీ, పురుషుల కొరకు వేరు వేరు ప్రాంగాణాలే గాకుండా కొన్ని కార్యాలయాలు మరియు ఇతర భాగాలను కూడ నిర్మించబడును అని తెలిపారు.

**మోర్ఫ్టేడెన్ నగర మేయర్ గారి ప్రసంగం:–**

అమీర్ సాహెబ్ జర్మనీ గారి ప్రసంగం తరువాత మోర్ఫ్లేడెన్ నగర మేయర్ గారు హేనిజ్ పేటర్ బేకేర్ గారు తమ ప్రసంగాన్ని ఈ విధముగా ప్రారంభించారు. మేయర్ గారు ఇలా అన్నారు: నేను నా సభ్యులందరి తరుపున మరియు నగర వాసులందరి తరుపున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి స్వాగతం పలుకుచున్నాను. ఆహ్వానిస్తున్నాను. మా నగరంలో సుమారు 115 జాతులకు చెందిన ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. అందరు కలిసి మెలసి జీవిస్తున్నారు. మా నగరంలో ఎలాంటి వ్యతిరేకతలు లేవు. ఎలాంటి మతపరమైన గొడవలు లేవు. మేమందరం కలసి మెలసి పని చేస్తాము. ఒకరి కార్యక్రమాలలో మరొకరు పాల్గొంటారు. కలసి మెలసి సంతోషంగా ఉంటాము.

మేయర్ గారు ఇలా అన్నారు: హుజూర్ అన్వర్ గారు మా నగరానికి వచ్చినందుకు మేము మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము. జమాఅత్ సభ్యులు మా నగరంలో, మా సమాజపు, మా సోసైటి అభివృద్ధిలో బాగస్వాములైనందుకు , నగరం అభివృద్ధి కార్యక్రమాలలో సహకరిస్తున్నందుకు కూడ మేము జమాఅత్ సభ్యులకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల మేయర్ గారు ఇలా అన్నారు: ఇక నుండి ఇక్కడి పాఠశాలలో పిల్లలకు ఇస్లామీయ విద్యను కూడ అందించడం జరుగుతుంది. ఇది కూడ పరస్పర కలయికల జీవనానికి ఒక ముందు అడుగు అనే చెప్పాలి.

మరల మేయర్ గారు ఇలా అన్నారు: గత 10 సంవత్సరాలుగా ఈ నగరంలో మస్జిద్‌ను నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం అన్ని పార్టీల వారు, నాయకులు, సంస్థలు కూడ మీ కోసం పని చేశాయు . ఫలితముగా మీకు అనుమతి కూడ లభించింది. కావున సాధ్యమైనంత త్వరగా మీరు మస్జిద్ నిర్మాణ పనులను ప్రారంభించాలని మేము కోరుకుంటున్నాము. ఎందుకనగా మీరు కోరుకున్న విధముగానే మీ మస్జిద్ నిర్మాణం పూర్తి కావాలని మేమందరు ఏకాభిప్రాయాన్ని వ్యక్తపర్చుతున్నాము. మీకు అల్లాహ్ అనుగ్రహాలు లభించాలని నేను చివరిగా అల్లాహ్‌ను కోరుకుంటున్నాను. మీ అందరికి చాలా కృతజ్ఞతలు. మేమందరం మీకు సహకరించుటకు ఎల్లప్పుడు సిద్ధముగానే ఉంటాము.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 4:50 నిమిషాలకు తమ ప్రసంగాన్ని ప్రారంభించారు.

**మస్జిద్ బైతు స్సుబ్‌హాన్ పునాది సందర్భమున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

**తష్షహుద్, తవూజ్ మరియు తస్మీయా పఠనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రసంగించారు:**

అల్ హందులిల్లాహ్ నేడు మోర్‌ఫేల్‌డెన్ జమాఅత్‌కు కూడ మస్జిద్ నిర్మించుకొను భాగాన్ని అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇకపై ఈ ప్రాంతంలో జమాఅత్ ను గూర్చి ప్రచారం విస్తరించును. ఈ రోజు నాకు చాలా సంతోషం కల్గుతుంది. మస్జిద్ నిర్మించిన తరువాత జమాఅత్ పరిచయం వ్యాపించకుండా ముందుగానే వ్యాపించినందున నేడు అనేక మంది ప్రాంతీయ జర్మనీలు ఈ కార్యక్రమములో పాల్గొనడం ఇక్కడి జమాఅత్ సభ్యులు మరియు ప్రాంతీయ సభ్యులు ఎంత గొప్పగా ప్రేమానురాగాలతో కలసి మెలసి ఉంటున్నారో అర్థమవుతుంది. ఈ ప్రేమానురాగాలే ఇతర ధర్మాల వారిలో ఉన్నట్లైయితే పరస్పర ప్రేమాభిమానపు వాతవరణం నెలకొంటుంది. సమాజం కూడ శాంతియుతముగా, సామరస్యముగా ఉంటుంది.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** జర్మనీ అమీర్ గారు తన ఉపన్యాసంలో అనువాదం వినిపించిన తరువాత కొన్ని మత పరమైన కారణాల వలనే ఈ నగరానికి వలసవాదులు వచ్చారు అని అన్నారు. నేను కూడ తెల్పునదేమనగా అహ్మదియ్య జమాఅత్ సభ్యులు కూడ ఇక్కడికి కొన్ని మతపరమైన కారణాల వలనే వచ్చారు. పాకిస్తాన్ నుండి జర్మనీకి ప్రస్థానం చేసి వచ్చారు. జర్మనీయులు ఎంతో గొప్పగా వారందరిని తమ వారిగా భావించారు. అహ్మదియ్య పిల్లలు, పెద్దలు అందరు ఈ నగరవాసులైనారు. పాకిస్తాన్‌లో మతపరమైన స్వాతంత్రాన్ని వారు అంతం చేయాలని చూడడం వలనే అహ్మదియ్యజమాఅత్ వారు ఇక్కడికి వచ్చారు. తప్పని పరిస్థితులలలో వారు తమ మాతృ దేశాలను, మాతృ భూమిని వదిలిపెట్టి వచ్చారు.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** కాని గతంలో ఇక్కడికి వచ్చిన వారు ఇక్కడ నివాసం ఏర్పర్చుకొని చాలా సంవత్సరాలు అవుతుంది. వారి సంతానం నేడు జర్మనీ సమాజంలో పెరిగి పెద్దవారు అవుతున్నారు. ఇక్కడి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సమజంలో ఉంటూ వారు మతపరంగా ముసల్మానులై అయినా జాతి పరంగా జర్మనీలుగా మారిపోయారు. రంగు మరియు రూపు రేఖలలో తేడా ఉండవచ్చును. కాని కొన్ని సందర్భాలలో చూసినచో ఇక్కడి అహ్మదియ్య సభ్యులు కూడ జర్మనీ జాతీయులలో ఒక భాగమైనట్లుగా కనిపిస్తుంది. బయటి నుండి వచ్చే ప్రతి వ్యక్తి ఒకవేళ ఏదేని సమాజంతో కలసిపోవాలని భావించినచో వారు తమను ఆయా జాతిలో భాగముగా మల్చుకోవడానికి, ఆ జాతి విశిష్టతలను, ప్రత్యేకతలను అలవర్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆపై దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** అహ్మదియ్య జమాఅత్ ప్రత్యేకత ఏమిటనగా, వారు ఏ ప్రాంతానికి వెళ్ళిన కూడ ఎల్లప్పుడు ఆ ప్రాంతపు విధేయులుగా, ఆ దేశ సేవకులుగా ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటారు. అంతేగాకా మతపరంగా వారు వేరుగా ఉన్నప్పటికి దేశంలోని అన్ని రకాల తెగవారితో కూడ కలిసి మెలసి ఉండడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటారు. జర్మనీ జాతి యొక్క మరొక ప్రత్యేక ఏమిటనగా వారు తమ ప్రాంతంలో, తమ దేశంలో సామూహికముగా నమాజ్ సల్పుభాగ్యాన్ని కోల్పోయినా, మస్జిద్‌ను నిర్మించుకునే అవకాశాన్ని కోల్పోయిన వారికి ఇక్కడ మస్జిద్ నిర్మించుకునేందుకు అనుమతినిచ్చి సామూహికముగా నమాజ్ సల్పుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. అంతేగా తమ మతపరమైన భావాలను వ్యక్తపర్చుకునే స్వతంత్రాన్ని కల్పిస్తుంది. ఇది చాలా గొప్ప ప్రత్యేకత. ఈ ఒక్క కారణంచేతనే మేము వారికి పదే పదే కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కావున ప్రస్థానం చేసి ఇక్కడికి వచ్చిన అహ్మదీయులందరు పూర్తి విధేయతతో ఈ దేశానికి సేవ చేయుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలి.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** మీనార్‌ను గూర్చి ఇప్పుడే అమీర్ గారు తెలిపారు. దానిని గూర్చి కొందరి మనస్సులో అనుమానాలు రావచ్చును. కొన్ని ప్రశ్నలు తలెత్తవచ్చును. అందుకే నేను వాటిని నివృత్తి చేయాలనుకుంటున్నాను. అమీర్ సాహెబ్ ఈ మస్జిద్ కొరకు జర్మనీలోనే అత్యంత ఎత్తైన మీనార్‌ను అనగా 16 మీటర్ల ఎత్తులో నిర్మిస్తాము అని అన్నారు. కావున వీరు ఇంత పెద్ద మీనార్‌ను నిర్మించినచో ఈ మీనార్ నిర్మాణం వలన వారికి లభించే గొప్పదనం, ఆ గొప్పదనంను చూసి ఇక్కడ సమాజీకులలో ఎక్కడ చెడు ప్రభావం పడుతుందో అనే భయాలు కల్గవచ్చును. కాని నేను మీకు తెల్పునదేమనగా ఈ మీనార్‌ను ఎత్తుగా నిర్మించడంలో గొప్పదనం లేదు. గొప్పదనం ఎందులో ఉన్నదనగా ఈ మీనార్ ఎంత ఎత్తుగా నిర్మించినచో అంత దూరం వరకు ఈ మస్జిద్ నుండి శాంతి, సామరస్యతలతో కూడిన సందేశం అందుతుంది అనే విషయంలోనే గలదు. ఇన్షా అల్లాహ్ ఈ మస్జిద్ నిర్మాణంతో పాటు ఇంకా ఎక్కువగా ప్రేమాభిమానాలు, సోదరభావాలతో కూడిన సందేశం ఈ ప్రాంతంలో విస్తరిస్తుందని, వారు ఇంకా ఈ సమాజంతో కలిసిపోతున్నారని జమాఅత్‌తో అనుబంధం ఉన్న వారు , జమాఅత్ సభ్యులతో పరిచయం ఉన్నవారు గుర్తిస్తారు. అంతేగాని మస్జిద్ నిర్మించడం వలన సమాజం నుండి వేరుపడడం లేదా ఒక గ్రూపును తయారు చేసుకోవడం అనేది జరుగదు. మస్జిద్ నిర్మాణం వలన ఈ సమాజంలో మా జమాఅత్ సభ్యులు ఇంకా మమేకమైపోతారు. మస్జిద్ నిర్మించిన చోట మమేకమైపోయాము. కావున ఇన్షా అల్లాహ్ ఇక్కడ కూడ మస్జిద్ నిర్మాణం పూర్తి అయినా తరువాత ఇక్కడి నగర వాసులు మా జమాఅత్ సభ్యులు ఇంకా ఈ సమాజంతో మమేకం కావడంను చూస్తారు.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** మొత్తానికి మేయర్ గారు కూడ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అమీర్ సాహేబ్ గారు కూడ వారు అందించిన సహాయంను గూర్చి వివరించారు. వారికి నేను కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను, వారి కౌన్సిల్ సభ్యులకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఈ ప్రాంత ప్రజలకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారు ఇక్కడ మనకు మస్జిద్ నిర్మించుకొనుటకు చోటును ఇచ్చాను. ఎలాంటి అభ్యంతరంను వ్యక్త పర్చకుండా మనకు మన ప్రణాళిక ప్రకారం మస్జిద్ నిర్మించుకునే అనుమతిని కూడ ఇచ్చారు. అల్లాహ్ తాలా వీరందరికి ఉత్తమ ప్రతి ఫలములను అందించు గాకా!.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** దీనితో పాటు అహ్మదీయులందరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నేను మీ ముందు ప్రస్తావించిన విషయాలు కేవలం మాటల వరకే పరిమితమై ఉండకూడదు. ఈ విషయాలన్నింటిని ప్రభావవంతముగా, ఆలోచనలను, అభిప్రాయాలను మీ అందరి తరుపున వ్యక్తమవుతాయనే నమ్మకంతో తెల్పుచున్నాను. ఇన్షా అల్లాహ్ ఈ మస్జిద్ నిర్మాణంతో పాటు మీరు కూడ ఈ సమాజంలో ఇంకా మమేకవుతారని భావిస్తున్నాను. ఇస్లాంయొక్క ప్రేమాభిమానాలతో కూడిన, సోదరభావంతో ఉన్నటు వంటి బోధనల సందేశాన్ని ఇక్కడి ప్రజలకు తెలియజేయ డానికి మీరు పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తున్నారని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఎవరి మనస్సులోనైన ఏ విధమైన భయాందోళనలు ఉన్నచో వాటిని దూరం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నించాలి. పరస్పరం ప్రేమాభిమానాలను, సోదరత్వంను పెంపొందించుకోండి. తద్వారా మీరు ప్రేమానురాగలతో జీవనం కొనసాగించువారని, ఇతరుల హక్కులను కాపాడుటకు ప్రయత్నిస్తారని ఇక్కడి వారు కూడ గుర్తించెదరు. ఇలాంటి ఆలోచనలతోనే మీరు ఈ మస్జిద్‌ను నిర్మించు భాగ్యమును అల్లాహ్ తాలా మీకు కల్పించుగాకా!. పైగా ఈ మస్జిద్ పేరు కూడ "మస్జిద్ సుబ్‌హాన్" గా నామకరణం చేయడమైనది. తమ మనస్సులను కూడ పవిత్రం చేసుకోను వారు కావలెను. మస్జిద్ నిర్మాణం కోసం కట్టబడే ప్రతి ఇటుక మిమ్ములను వినయ విధేయతలో ఇంకా పెంచును గాకా! ప్రతి రోజు, ప్రతి పగలు ఈ పరిసర ప్రాంతంలో ఇస్లాం యొక్క సందేశం చాలా అందవంతముగా చేరవేయు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ ప్రసంగం 5 గంటల వరకు కొనసాగింది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు శంఖుస్థాపన కోసం పురుషుల ప్రాంగణం నుండి బయటికి వచ్చారు. మస్జిద్ కోసం పునాది తీసిన ప్రాంతానికి చేరుకొని దుఆ చేస్తూ మొదటి ఇటుకను అమర్చినారు. హజ్రత్ భేగం సాహెబా మద్దజల్లహా ఆలా గారు రెండవ ఇటుకను అమర్చినారు.

ఆ తరువాత ఈ క్రింది జమాఅత్ పదవి దారులు వరుసగా ఒక్కొక్క ఇటుకను అమర్చు భాగ్యాన్ని పొందినారు.

ముకర్రం అబ్దుల్లాహ్ వాగస్ హోవుజర్ గారు. అమీరే జమాఅత్ జర్మనీ. తదుపరి హెన్జ్ పేటర్ గారు నగర మేయర్ కూడ ఒక్కొక్క ఇటుకను అమర్చినారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 30 JUN 2022 Issue No. 26.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఆ తరువాత అబ్దుల్ మాజిద్ తాహిర్ గారు (ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్ లండన్) ముకర్రం హైదర్ అలీ జఫర్ గారు (ముబల్లిఘ్ ఇంచార్జ్ జర్మనీ). ముకర్రం మునీరు అహ్మద్ జావేద్ గారు (ప్రైవేట్ సెక్రటరి). ముకర్రం ముబారక్ అహ్మద్ తన్వీర్ గారు (రీజనల్ ముబల్లిఘ్ సిల్‌సిలా జర్మనీ). ముకర్రం చౌద్రీ ఇఫ్తిఖార్ అహ్మద్ గారు (సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ జర్మనీ). ముకర్రం హసనాత్ అహ్మద్ గారు (సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జర్మనీ). ముహతరమా అమతుల్ హయ్యి గారు (సదర్ లజ్నా ఇమా అల్లాహ్ జర్మనీ ) ముకర్రం మహ్మూ౦ అహ్మద్ ఖాన్ గారు (నేష్నల్ సెక్రటరి వఖ్ఫే నౌ) ముకర్రం సయ్యద్ ముహమ్మద్ ఖావిర్ సాహెబ్ (జాయిదాద్ శాఖ). ముకర్రం ముహమ్మద్ అక్రం గారు (ప్రాంతీయ అమీర్) ముకర్రం బషారత్ నూరుల్లాహ్ గారు (ప్రాంతీయ నాజిం) ముకర్రం నదీం అహ్మద్ గారు (జోనల్ ఖాయిద్) ముకర్రమ ఫర్‌హత్ ఖాన్ సాహెబా (సదర్ లజ్నా సిటి) ముకర్రం మన్సూర్ అహ్మద్ గారు (సదర్ హల్ఖా మోర్ఫేలెడన్ ఓస్ట్) ముకర్రం అబ్దుల్ బాసిద్ గారు (సదర్ మోర్ఫేలెడన్ వెస్ట్) ముకర్రం అనస్ ఖాన్ గారు (సదర్ హల్ఖా వాల్ డోర్ఫ్).

పైన తెల్పిన జమాఅత్ యొక్క పదవి దారులే గాకుండా ఒక వాఖిఫా నౌ బాలిక అజీజ అదీసా ఖాన్ మరియు ఒక వాఖిఫే నౌ బాలుడు అజీజం సబీహ్ అహ్మద్ ఘుథూల్ కూడ ఒక్కొక్క ఇటుకను అమర్చు భాగ్యాన్ని పొందారు. శంఖుస్థాపనకు చెందిన ఈ కార్యక్రమము కొనసాగుచుండగా జమాఅత్ సభ్యులందరు రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంత సమీఉల్ అలీం అనే దుఆను పఠిస్తూనే ఉన్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు.

దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదముల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల పురుషుల ప్రాంగణంలోకి వచ్చారు. అక్కడ రిఫ్రేష్‌మెంట్ మరియు టీ వంటి ఏర్పాట్లు చేశారు. ఆ సమయంలో అనేక మంది అతిథులు వరుసగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి వద్దకు చేరుకొని మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యాని పొందారు. హుజూర్ అన్వర్ కరుణా హృదయంతో వారితో సంభాషించారు. అతిథులకు కరచాలన భాగ్యాన్ని కల్పించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని క్షణాలు కోస మహిళ ప్రాంగణంలోకి వెళ్ళారు. అక్కడ మహిళలు తమ ఆధ్యాత్మిక తండ్రిని ధరించుకొను భాగ్యాన్ని పొందారు. బాలికలు బృందాలుగా ఏర్పడి దుఆలతో కూడిన ఉర్దూ పద్యాలను చదివి వినిపించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

ఆ తరువాత లోకల్ మజ్లిస్ ఆమిలా సభ్యులు హుజూర్ అన్వర్ గారితో ఒక గ్రూపు ఫోటోను దిగే భాగ్యాన్ని పొందారు. ఆ సమయంలో పిల్లలందరు ఒక వరుసలో నిలబడిపోయారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆ పిల్లలందరికి కూడ చాక్లెట్స్‌ను పంచిపెట్టారు. ఆ పిల్లలు దుఆలతో కూడిన ఉర్దూ పద్యాలను ఆలాపించసాగారు.

**ఫ్లేర్షేమ్ నగరానికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ఆగమనం, అభిమానభరితమైన ఘనస్వాగతం:-**

ఆ తరువాత కార్యక్రమము మేరకు ఇక్కడి నుండి మస్జిద్ బైతుల్ అతాఅ ప్రారంభోత్సవానికి ఫ్లేర్షేమ్ నగరానికి బయలుదేరవలసి యుండెను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అక్కడి నుండి బయలు దేరుటకు ముందు తమ చేతులను పైకి ఎత్తి అందరికి అస్సలాము అలైకుం అని చెప్పారు. ఆ తరువాత 5:45 నిమిషాలకు అక్కడి నుండి బయలుదేరినారు. అక్కడి నుండి ఫ్లేర్షేమ్ నగరం 21 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. హుజూర్ అన్వర్ గారి వాహనం నగరంలోకి ప్రవేశించగానే మార్గంలో ఉన్నటు వంటి పోలీస్‌లు మార్గాన్ని క్లీయర్ చేశారు.

6:10 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఫ్లేర్షేమ్ నగరానికి చేరుకున్నారు. అక్కడి జమాఅత్ మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులు పురుషులు, స్త్రీలు, పిల్లలు వృద్ధులు, తమ ప్రియతన ఖలీఫాను స్వాగతించడం కోసం ముందుగానే చేరుకున్నారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వాహనం నుండి బయటికి రావడంతోనే జమాఅత్ సభ్యులు నినాదించసాగారు. పిల్లలు దుఆలతో కూడిన మరియు స్వాగతించుటకు చెందిన ఉర్దూ పద్యాలను ఆలాపించారు. చిన్నలు పెద్దలు అందరు తమ చేతులను పైకి ఎత్తి తమ ప్రియతమ ఖలీఫాను ఘనంగా స్వాగతించసాగారు. మహిళలు కూడ తమ ఆధ్యాత్మిక తండ్రి గారిని చూసి ఆనందించసాగారు.

ఫ్లేర్షేమ్ నగర సదర్ జమాఅత్ ముకర్రం ముహమ్మద్ మునవ్విర్ ఆబిద్ గారు మరియు రిజనల్ అమీర్ నసీర్ అహ్మద్ ఆరిఫ్ గారు , రిజనల్ ముబల్లిఘ్ సిల్‌సిలా తాహిర్ అహ్మద్ గారు, నాయబ్ అమీర్ సయీదధ్ ఫీస్లర్ గారు, జాయిదాద్ శాఖకు చెందిన సెక్రటరి షకీల్ అహ్మద్ గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారితో కరచాలనం చేయు భాగ్యాన్ని పొందారు. ఫ్టేర్షేమ్ జమాఅత్ వైపు నుండి హుజూర్ అన్వర్‌ను ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భమును పురస్కరించుకొని నగర మేయర్ మిష్టర్ మైకేల్ అంటేన్ బ్రింక్ మరియు ఆ ప్రాంతానికి చెందిన కమిష్నర్ మిష్టర్ మైకెల్ కిరియాక్ష్ గారు మరియు నగర కౌన్సిల్ అధ్యక్షులు మిష్టర్ ఓడర్ మట్ట్ మరియు హెస్సేన్ రాష్ట్ర రాష్ట్ర సెక్రటరి గారు హుజూర్ అన్వర్‌కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ గారు వారందరికి కరచాలనం చేయు అవకాశాన్ని కల్పించారు.

**మస్జిద్ బైతుల్ అతాకు చెందిన శిలా ఫలకమును ప్రారంభించుట:-**

ముందుగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌కు బయటి వైపు ఉన్నటు వంటి గోడకు అమర్చిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి దుఆ చేయించారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుల్ అతా యొక్క లోపలి భాగంలోకి ప్రవేశించారు. ఆపై మస్జిద్‌ను గూర్చి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జొహర్ మరియు అసర్‌ల నమాజ్‌లను కలిపి చదివించారు. అలా ఆ మస్జిద్ యొక్క ప్రారంభం జరిగిపోయింది. మీడియా ప్రతినిధులు చాలా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. వారందరు నిరంతరం కార్యక్రమాలను ప్రసారం చేయసాగారు.

నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జర్మనీకి చెందిన అమీర్ గారిని మస్జిద్‌లో ఉన్నటు వంటి సభ్యులందరు ఈ నగరానికి చెందినవారేనా? అని అడిగారు. అందుకు అమీర్ గారు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల నుండి కూడ వచ్చారు అని సమాధానం ఇచ్చారు.

తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని క్షణాల కోసం మహిళ ప్రాంగణంకు వెళ్ళారు. అక్కడ ఉన్నటు వంటి మహిళలు తమ ప్రియతమ ఖలీఫా గారిని ప్రత్యక్షముగా చూచునట్టి భాగ్యమును పొందినందుకు చాలా ఆనందించసాగారు. బాలికలు ఉర్దూ పద్యాలను, ఆహ్వాన గీతాలను ఆలాపించారు. హుజూర్ అన్వర్ పిల్లలకు ఆప్యాయముగా చాక్లెట్స్‌ను పంచిపెట్టారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ మస్జిద్ ప్రక్కనే ఉన్నటు వంటి కార్యాలయాలను, బహుళ విధములైన ప్రాంగణాల సముధాయాలను మరియు వంట గదిని మరియు అతిథి గదులను పరిశీలించారు. (తదుపరి సంచికలో)

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz